

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 25 జనవరి 2026 | పేజీలు 8


## పేద విద్యార్థుల ఐఐఐటీ కల నిజం చేసేందుకే

# ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- అర్హత పరీక్ష ద్వారా 150 మంది విద్యార్థుల ఎంపిక
- నెల రోజుల పాటు రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ




**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఆర్థిక పరిమితుల కారణంగా ఐఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం పొందలేకపోతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించాలనే లక్ష్యంతో, పూర్తిగా ఉచితంగా స్వంత నిధులతో నెల రోజుల పాటు మహబూబ్?నగర్ నగరంలోని బోయపల్లిలో ఉన్న వై టి సి భవనంలో రెసిడెన్షియల్ విధానంలో ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్?నగర్ నగరంలోని బోయపల్లిలో ఉన్న వై టి సి భవనంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉన్నప్పటికీ సరైన మార్గనిర్దేశం, శిక్షణ లభించక అనేక మంది వెనుకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.600 కోట్లతో నిర్మించనున్న ఐఐఐటీ కళాశాల నిర్మాణానికి ఈ నెల 16వ తేదీన భూమిపూజ నిర్వహించి, ముందుగా రూ.200 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. జిల్లా లో ఉన్న ఐఐఐటి కళాశాల లో గత సంవత్సరం ఉమ్మడి మహబూబ్?నగర్ జిల్లా నుంచి ఐఐఐటీలో 5 శాతం మంది విద్యార్థులు కూడా అడ్మిషన్ పొందలేకపోయారని, కనీసం ఈ ఏడాది అయినా 15 నుంచి 20 శాతం మంది విద్యార్థులు ఐఐఐటీలో సీట్లు సాధించాలనే లక్ష్యంతో.మహబూబ్?నగర్ ఫస్ట్ మరియు వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించామని ఆయన తెలిపారు. ఉత్తర తెలంగాణ తో పోలిస్తే, మనం చాలా వెనకబడి ఉన్నామని, ఇప్పుడు మన మహబూబ్ నగర్ బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నారు కాబట్టి మనం కూడా ఎదగడానికి అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఐఐఐటీ ఉన్న ప్రాంతానికి చెందిన విద్యార్థులే అధిక సంఖ్యలో అడ్మిషన్లు పొందాలనే ఉద్దేశంతో ఈ నెల 10వ తేదీన నగరంలోని మాడ్రన్ స్కూల్?లో మెరిట్ (అర్హత) పరీక్ష నిర్వహించామని చెప్పారు. ఈ పరీక్షకు మహబూబ్?నగర్ జిల్లా పరిధిలోని 17 మండలాల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 750 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. వీరిలో మెరిట్ ఆధారంగా 150 మంది విద్యార్థులను ఎంపిక చేయగా, మహబూబ్?నగర్ నియోజకవర్గం నుంచి 75 మంది, జడ్చర్ల మరియు దేవరకద్ర నియోజకవర్గాల నుంచి మరో 75 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ శిక్షణ నిమిత్తం ఎన్ ఎ సి అనుమతులు తీసుకొని, జిల్లా విద్యాశాఖ అధికారులతో చర్చించి నెల రోజుల పాటు నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 27వ తేదీ నుంచి అనుభవజ్ఞులైన అధ్యాపకుల బృందం ద్వారా ఐఐఐటీ ప్రవేశానికి అవసరమైన విధంగా లోతైన శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతుందని, వసతి, భోజనం, అధ్యయన వసతులు అన్నీ ఉచితంగానే కల్పిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఐఐఐటీ వంటి సంస్థల్లో చదవగలరనే నమ్మకాన్ని కల్పించడమే తన లక్ష్యమని, ఒకసారి అవకాశం లభిస్తే వారు తమ ప్రతిభతో దేశస్థాయిలో రాణిస్తారని ఎమ్మెల్యే అన్నారు. గత రెండేళ్లుగా విద్యావిధానంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దీనిపై చర్చ జరుగుతోందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తున్నామని మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని, ఇటీవల జరిగిన ముఖ్యమంత్రి సభ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఒక స్పష్టమైన సంకేతం ఇచ్చామని అన్నారు. గత పదేళ్లలో మహబూబ్?నగర్?లో విద్య కోసం తగిన నిధులు ఖర్చు చేయలేదని విమర్శించారు. అయితే గత రెండు సంవత్సరాలుగా ప్రతి కళాశాలకు నిధులు మంజూరు చేయించామని తెలిపారు. అందులో భాగంగా ఎంవిఎస్ డిగ్రీ కళాశాలకు రూ.30 కోట్లు, బాలుర జూనియర్ కళాశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.2 కోట్లు, ఒకేషనల్ జూనియర్ కళాశాల కోసం ఆధునిక క్యాంపస్, ఎంవిఎస్ బాలుర జూనియర్ కళాశాలకు రూ.7కోట్ల 95 లక్షలు, ఎన్టీఆర్ బాలికల జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.6 కోట్ల.86 లక్షలు మంజూరు చేయించామని వివరించారు. రాజకీయ నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే అద్భుతమైన ఫలితాలు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వలసల జిల్లాను చదువుల జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అకాడమిక్ ప్రోగ్రాం తో పాటు ఐఐఐటీలో సీటు సాధించే విధంగా అధ్యాపకులు విద్యార్థులను తీర్చిదిద్దుతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి గోనెల శ్రీనివాసులు, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, సోము భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన...

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్..



**వెల్దండ. సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్. బాదావత్ సంతోష్. ఓపీ నమోదు విభాగం. ల్యాబొరేటరీ. ఇన్?పేషెంట్ వార్డు సహా ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు. రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని ఆదేశించారు. అలాగే ఆయుష్మాన్ భారత్ పథకం కింద అందిస్తున్న వైద్య సేవల అమలు తీరుపై ఆరా తీశారు. రోగులకు వైద్యం సక్రమంగా అందుతున్నదీ. అవసరమైన సదుపాయాలు ఉన్నాయా అనే విషయాలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన నూతనంగా నిర్మిస్తున్న భవనాలను కలెక్టర్ పరిశీలించి వెంటనే పూర్తి చేసి ఆసుపత్రిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ డీఎంహెచ్వోను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాడని ప్రభుత్వాసుపత్రి వైద్యుల ప్రథమ కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్ వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్. స్థానిక సర్పంచ్. యాదమ్మ వెంకటయ్య గౌడ్. ఉప సర్పంచ్ శ్రీను. సెక్రటరీ గిరి. వార్డు సభ్యులు. రమేష్. శేఖర్. నాయకులు. పుల్లయ్య. భరత్ గౌడ్. ఇతర వైద్యులు సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఉపాధి మౌలిక వసతులకు కల్పన

- పని దినాలు పెంచిన కేంద్ర ప్రభుత్వం, - జి రామ్ జి తోనే గ్రామాల అభివృద్ధి
- పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ

**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** వికసిత్ భారత్ జి.రాం.జీ పథకం తోనే గ్రామాల అభివృద్ధి తోపాటు ఉపాధి కల్పన జరుగుతుందని మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ తెలిపారు. శనివారం మండలంలోని




పర్దీపూర్ గ్రామంలో వికసిత్ భారత్ జి రామ్ జి పథకంపై అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకంలో మార్పులను తీసుకొస్తూ వ్యవసాయ రంగంతో పాటు మౌలిక వసతుల కల్పనకు గాను వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ పథకంలో 125 రోజులకు పని దినాలు పెంచడం జరిగిందన్నారు. గ్రామ సభను నిర్వహించి ప్రజల సమక్షంలో గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కు తీర్మానం చేసుకునే అవకాశాన్ని కేంద్రం కల్పించిందన్నారు. కోట్ల రూపాయల పనులు కల్పించిన గ్రామాలు నేటికీ అభివృద్ధి జరగడం లేదని, కేంద్ర ప్రభుత్వం ఈ మార్పులు తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులను

మిగతా 2లో

## ఉపాధి మౌలిక వసతులకు కల్పన

(మొదటి పేజీ తరువాయి)

ఏమాత్రం తగ్గించకుండా అదనంగా రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు కేటాయిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గిస్తుందని కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను సృష్టిస్తూ ప్రజలను గందరగోళాన్ని సృష్టించిందన్నారు.జి రాంజీ పథకంలో వ్యవసాయ రంగాన్ని కూడా అనుసంధానం చేసిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఈ పథకంలో మార్పులు తీసుకొచ్చిందన్నారు. వందరోజుల పని దినాలను 125 రోజులకు పెంచడంతో కూలీలకు అదనంగా పనులు దొరుకుతాయన్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు తగ్గవని ప్రజలు గుర్తించుకోవాలన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్న సదుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకంలో మార్పులు చేసిందన్నారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసా రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోవాలన్నారు. రైతులకు కిసాన్ సన్మాన్ నిధి సబ్సిడీ రుణాలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులందరి వివరాలు కేంద్రానికి పంపకపోవడంతోనే కిసాన్ సమ్మాన్ నిధి కింద వ్యవసాయానికి ఆర్థిక సహాయం అందడం లేదన్నారు. 2047 నాటికి భారత్ ను ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపేందుకు నరేంద్ర మోడీ పని చేస్తున్నారన్నారు. 2047నాటికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రపంచంలోనే భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా నిలిపేందుకు దేశ ప్రధాని మోదీ లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. వికసిత్ గ్రామం తోనే వికసిత్ భారత్ సాధ్యమని ప్రధాని నరేంద్ర మోడీ ఈ పథకాన్ని తీసుకువచ్చారన్నారు.

**బాధిత కుటుంబాలను ఎంపీ పరామర్శ :** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయిని యాత్రకు వెళ్లిన పర్దీపూర్ గ్రామానికి చెందిన యువకులు కావలి నరసింహులు ,ధన్వాడ శివకుమార్ రోడ్డు ప్రమాదంలో 15 రోజుల క్రితం మృతి చెందడంతో ఈ సమాచారం తెలుసుకున్న పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ బాధిత కుటుంబాల సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఎంపీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు పద్మజా రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కురువ రమేష్, మండల అధ్యక్షులు దశరథ్, పర్దీపూర్, గోపియా నాయక్ తండ సర్పంచులు శివకుమార్, రాములు నాయక్, నాయకులు కావలి నరేష్, రాములు, వెంకటయ్య గౌడ్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీకృష్ణ, పల్లమర్రివెంకటేష్, కావాలి ఆంజనేయులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను లబ్ధి చేకూర్చాలి

**- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో సెర్ఫ్ సీఈవో.**

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** తెలంగాణ ఇన్ క్లూజివ్ లైవ్లీవుడ్ ప్రోగ్రామ్ కింద నారాయణపేట జిల్లాలో ఎంపిక చేసిన నర్వ మండలంలో గుర్తించిన 903 కడు నిరుపేద కుటుంబాలకు ఇప్పటి వరకు అందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధి చేకూర్చాలని సెర్ఫ్ సీ.ఈ.వో దివ్య తెలిపారు. లైవ్లీ వుడ్ ప్రోగ్రామ్ కు సంబంధించిన నారాయణపేట వికారాబాద్ జిల్లాల కలెక్టర్ల తో సెర్ఫ్ సీ.ఈ.వో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నారాయణ పేట జిల్లాలోనీ నర్వ మండలంలో 903 నిరుపేద కుటుంబాలలో ఇంకా కొందరికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లేవని వారికి ఆయా పథకాలను అమలు చేయాలని సీఈవో సూచించారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. నర్వ మండలంలో ఎంపిక చేసిన నిరుపేద కుటుంబ సభ్యులకు అవసరమైన పథకాలన్నింటినీ అమలు చేయిస్తామని సీ ఈ వో కు తెలిపారు. సత్వరం సంక్షేమ పథకాల అమలుకు తగిన చర్యలు తీసుకునేలా సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే నర్వ మండలంలోని ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించేలా చూస్తామన్నారు. సేర్ఫ్ కు సంబంధించిన ఇతర కార్యక్రమాల అమలు పై వీసీ అనంతరం కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రాజేందర్ గౌడ్, డిఆర్డిఓ మొగులప్ప, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్, సీ ఎం వో రాజేందర్, డీ పీ ఎం జయన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు తరలి వెళ్లిన క్రీడాకారులు



**మక్తల్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయ కాంతారావు, సిద్దిపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకట్ నర్సయ్య ఆధ్వర్యంలో ఈ నెల 24 నుండి 26 వరకు సిద్దిపేటలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి మౌంటెన్ సైకిలింగ్ పోటీలకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి .గోపాలం ఆధ్వర్యంలో 17 మంది బాలబాలికలు ,సైకిల్ రైడర్స్ ఈనెల 24న సిద్దిపేటకు తరలి వెళ్ళుతున్నమాని బి. గోపాలం తెలిపారు. ఈ సైకలింగ్ రైడర్స్ కు గత సంవత్సరం రాష్ట్ర స్థాయి మౌంటెన్ సైకిలింగ్ పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన టి. అనూష కోచ్ గా వ్యవహరిస్తారని బి. గోపాలం సంతోషం వ్యక్తపరుస్తూ, స్వంత ఖర్చులతో రాష్ట్ర జాతీయస్థాయి పోటీలకు పంపుచున్నామని,నేను క్రీడా రంగానికి అంకితమై, క్రీడాకారులకు అనేక క్రీడల్లో ఉచిత మెరుగైన శిక్షణ ఇస్తూ, ఇప్పటివరకు 176 మందిని జాతీయ స్థాయిలో, 6 మందిని అంతర్జాతీయ స్థాయిలో ఆడించానని బి.గోపాలం తెలిపారు.

## నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి. - డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణ పేట డీ ఎస్పీ లింగయ్య ఆధ్వర్యంలో శనివారం పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరిస్తూ. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి చాలెంజిగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ముందస్తు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లను, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక నిఘా ఉంచాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచి రౌడీషీటర్స్ ని బైండోవర్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐలు శివ శంకర్, రామ్ లాల్, సైదులు, భగవంత్ రెడ్డి, ఎస్సై లు దామరగిద్ద పి.రాజు వెంకటేశ్వర్లు, రాముడు, రాము, బాలరాజు, విజయ్ కుమార్, భాగ్యలక్ష్మి రెడ్డి, SM నవీద్, అశోక్ బాబు, గాయత్రి, మహేశ్వరి,రేవతి, స్టేషన్ రైటర్లు తది తరులు పాల్గొన్నారు.

## బిజ్వారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**- సొంత డబ్బుతో వీధిలైట్లు ఏర్పాటు**

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి**






**మల్దకల్ సూర్య న్యూస్:** బిజ్వారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ వై. శైలజ శ్రీనివాసరెడ్డి అన్నారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని తగ్గట్టుగా పనిచేస్తూ, గ్రామాబివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానాన్ని స్పష్టం చేశారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో సర్పంచ్ వై శైలజ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో నిధులు లేకున్నా కానీ తమ సొంత ఖర్చులతో గ్రామపంచాయతీ భవనానికి ప్రత్యేక పెయింటింగు రంగులు వేయించి ముస్తాబ్ చేయించారు. గ్రామంలో అన్ని విద్యుత్ స్తంభాల ప్రత్యేక ఎల్ఈడి లైట్లు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, రహదారులు, విధి దీపాలు, డ్రైనేజీ, పచ్చదనం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తామని పేర్కొన్నారు. గ్రామంలో పేదలు, నిరుపేదలు, రైతులు, మహిళలు, యువతకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాలు సమకూర్చి బిజ్వారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టంగా తెలిపారు. ప్రజా ప్రతినిధిగా ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కోరారు. గ్రామ ప్రజల ఐక్యతతోనే బిజ్వారం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా నిలబెడతామని సర్పంచ్ వై. శైలజ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు టి కృష్ణమూర్తి, రాగి మాన్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దయ్య, మాజీ ఉప సర్పంచ్ బి కృష్ణ, చిన్న బాలసాహెబ్, బి హరిన్ కుమార్, అంజి, నాగేంద్ర, రాజు కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ మొదలుపెట్టిన చేపల చెరువులు

**- అధికారులు బడా నాయకుల కనుసైకిలో నడుస్తుందన్న గ్రామస్తులు**



**ఇటిక్యాల సూర్య న్యూస్:** నీట మునిగిన భూముల్లో చెరువులు వేయకుండా ఆపాలని గ్రామ సర్పంచ్ రేణుక భర్త బిసన్న మరియు ఉప సర్పంచ్ దినకర్ గ్రామ రైతులు ఎమ్మార్వో కి వినతి పత్రం అందించడం జరిగినది. శ్రీశైలం నీటి ముంపుకి గురైన భూముల్లో చేపల చెరువులు. అధికారులు,రాజకీయ నాయకుల కనుసన్నలో ప్రభుత్వం నిషేధించిన క్యాట్ ఫిస్ లు పెంపకం. ఆందోళనలో గ్రామ ప్రజలు. జిల్లా కలెక్టర్ తక్షణమే అక్రమ చేపల చెరువు నిర్మాణమును ఆపాలి. జిల్లా ఫిష్ అధికారి షకీలా భాను మరియు ఎర్రవల్లి ఎమ్మార్వో నరేష్ కాల్ లో మాట్లాడడం జరిగింది నీట మునిగిన చెరువులను ఆపడానికి మండల గెజిటెడ్ ఆఫీసర్ ఎమ్మార్వో గారికే పర్మిషన్ ఉంటుందని ఫిష్ అధికారి చెబుతుంది ఎమ్మార్వో నాకు లేదు అధికారం కలెక్టర్ కుంటుందని అంటున్నాడు ఆపే అధికారం ఎవరికి ఉంది అని ప్రశ్నించిన రిపోర్టర్. జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని సాసనూలు గ్రామంలో శ్రీశైలం ముంపుకు గురైన ప్రభుత్వ భూమిలో చేపల పెంపకమునకు మండల,జిల్లా స్థాయి అధికారులతో పాటు బడా రాజకీయ నాయకులు చేపల చెరువును తవ్వటకు రంగం సిద్ధం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. నీట మునిగిన భూముల్లో దాదాపుగా 110 చెరువులు శ్రీశైలం నీటి ముంపులో గురై ఉన్న భూముల్లో చెరువులు వేసి ఉన్నారు. 1979లో అవార్డు అయిన భూములకు 1983-84 లో ప్రభుత్వము భూములకు ప్రభుత్వము నష్టపరిహారం చెల్లించిందనీ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా,పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా చేసే టప్పుడు రెండోసారి కూడా డబ్బులు చెల్లించిందనీ,నీటి ముంపు గ్రామాలకు రెవెన్యూ అధికారులు ఇంతవరకు 110 చెరువులకు పర్మిషన్ ఇవ్వకున్నా నడుస్తున్నాయనీ, మళ్లీ ఇప్పుడు శ్రీశైలం నీటి ముంపు పొలాల్లో మూడు హిటాచీ, జెసిబిలతో మొదలుపెట్టిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ చెరువుల వలన పట్టా పొలాల్లో నీరు వస్తున్నాయని ఆందోళన చెందుతున్న నిరుపేద రైతులు మండల జిల్లా స్థాయి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, ముంపు భూమిలో చెరువులు చేస్తున్న చూచి చూడనట్టు అధికారులు,పట్టా భూముల్లోకి శ్రీశైలం బ్యాక్ వాటర్ వస్తుందని పట్టాదారులు ఆందోళన చెందుతున్నారనీ, దీనిపై విచారణ చేయమని ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు దీనిపైన తక్షణమే చర్య తీసుకుని విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ని కోరుతున్న గ్రామ ప్రజలు, పట్టదారులు, క్యాట్ పీస్ చాపల చెరువు వలన గ్రామంలో ఉండే పశు వులకు,మేకలకు, గొర్రెలకు, బర్రెలకు కృష్ణా నది నీళ్లు పోయాక గ్రామంలో ఉండే పశువులు, మేకలు కలుషిత నీటి వలన ప్రమాదానికి గురి అవుతున్నాయనీ, పశువుల, గొర్రెల, మేకలు ,బర్రెలు కాపల దారులు కూడా ఆందోళన చెందుతున్నారు. రైతుల పంట పొలాలకు మోటర్ ద్వారా పైపులు పంటలు పండిస్తూ ఉంటారనీ, చేపల చెరువుల వలన అనేక నష్టాలు జరుగుతాయనీ, అనధికారికంగా నిర్మిస్తున్న చేపల చెరువుల పనులను ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన తోపాటు , కలెక్టర్ కార్యాలయమును కూడా ముట్టడిస్తామని ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు అనుకుంటున్నాట్లు తెలుస్తుంది. ఈ విషయంపై జిల్లా ఫిషరీస్ అధికారిని షకీలా భానును వివరణ కోరగా మీరు జిల్లా ఫిషరీస్ కార్యాలయానికి వచ్చి సమాచార అడగాలని దాటవేస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా ఈ విషయము సున్నితంగా ఉన్నప్పుడే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని అనధికారికంగా నిర్వహిస్తున్న చేపల చెరువుల నిర్మాణం ను ఆపాలని ఆ గ్రామస్తులు తెలిపారు.

## ఎమ్మెల్యే కి వినతిపత్రం అందించిన వేముల గ్రామస్తులు



**ఇటిక్యాల సూర్య న్యూస్:** అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కి ఎర్రవల్లి మండల పరిధిలోని వేముల గ్రామం నుండి కోదండపురం గ్రామ హైస్కూల్ వరకు మెటల్ రోడ్డు వేయించుట గురించి మరియు వేముల గ్రామానికి ఆర్టీసీ బస్సు రావాలి అని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొనడం జరిగినది.

# యూరియా కోసం రైతులు ధర్నా





**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం ముందు ఆర్ అండ్ బి రోడ్డు పైన రైతులు యూరియా కోసం ధర్నా నిర్వహించారు గత వారం రోజులుగా యూరియా లేక రైతుల ఇబ్బందులు పడుతున్నామని ధర్నా నిర్వహించారు గత రెండు రోజులుగా కార్యాల యం చుట్టు తిరుగుతూ పాస్ బుక్ జిరాక్స్ పేపర్ కవర్స్ లైన్ గా ఉంచారు సకాలంలో యూరియా అందించాలని అధికారులను కోరారు సంఘటన స్థలానికి పోలీస్ అధికారులు వచ్చి రైతులకు సర్ది చెప్పి ధర్నాను విరమింప చేశారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత మంత్రి సతీమణి లలితమ్మ



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సతీమణి లలితమ్మ అన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోనే శ్రీ బాలబిరమేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సరం కొలనుభారతి పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్చకులు మంత్రి కుటుంబ సభ్యులు జీవితంలో పైకి ఎదగాలని ఆకాంక్షించారు మీ వంశం అభివృద్ధి చెందాలని కోరారు ప్రజలు సుఖశాంతులతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు యువజన నాయకులు తులసిరాజు జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, అఖిలపక్ష పార్టీల నాయకులు, వీరేశలింగం దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై జయన్న సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బాలికలు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ను ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా న్యాయ సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి వి రజని




**ఆత్మకూరు /సూర్య న్యూస్ :** బాలికలు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అమరచింతలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ..బాలికలు రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూ వారి లక్ష్యాలను చేదించాలని సూచించారు. బాలికలకు న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు తమ సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. బాల్య వివాహ ముక్త భారత్ లో భాగంగా ప్రతి ఒక్కరు కూడా బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ఉండి బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మూలించాలని తెలియజేశారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మానస మాట్లాడుతూ బాలికలు తీసుకోవలసిన పోషక ఆహార పదార్థాలు మరియు పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. వివిధ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థినిలకు బహుమతులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గారు ప్రధానం చేశారు. కార్యక్రమంలో అమరచింత ఎస్సై స్వాతి డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు కలంపాష, ప్రధానోపాధ్యాయురాలు శారదా, పద్మమ్మ, విశ్రాంతి ఉపాధ్యాయుడు షేక్ అహ్మద్, సిఆర్పి స్వామి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నారాయణపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా అఖిల్ నాయక్



**కోయిలకొండ సూర్య న్యూస్:** నారాయణపేట కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా అఖిల్ నాయక్ నుఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కాటి చరణ్ రెడ్డి, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆశీర్వాదంతో పదవి రావడం జరిగిందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్నని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాలలో ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తాననిఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, పి శేఖర్ కృషి వల్ల పదవి వరించినందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు ,మండల కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లా అభివృద్ధిపై సీఎం దృష్టి పెట్టాలి

- గ్రామీణ రోడ్లు వెయ్యాలని వినతులు
- కోటి 76 లక్షల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ
- పాలమూరు ఎంపీ డీకే అరుణ



**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పాలమూరు ఎంపీ డీకే అరుణ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని సీసీ కుంట, ఉంద్యాల గ్రామాల మధ్య నక్కల వంపు పై ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద కోటి 76 లక్షల నిధులతో చేపడుతున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే 10వేల మందికి లబ్ధి చేకూరుతుందని ఆమె తెలిపారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద చేపట్టే పనులకు సంబంధిత అధికారులు స్టడీ చేయాలని సూచించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులకు రాష్ట్రం ప్రభుత్వ వాటా చెల్లిచే ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసే రోడ్లకు కాంట్రాక్టర్లు టెండర్లు వేసేందుకు ముందుకు రావడంలేదని ఆమె విమర్శించారు. గతంలో వేసిన రోడ్లకు ఇప్పటివరకు కాంట్రాక్టర్లకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా చెల్లించి పెండింగ్ లో ఉన్నా రోడ్లు వేసేలా చొరవ చూపాలన్నారు. పాలమూరు జిల్లాలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు రోడ్లు వెయ్యాలని దరఖాస్తులు ఇస్తున్నారని ఆమె తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రజా రవాణా ముఖ్యమని దాని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి బీటీ రోడ్లను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మండలంలో గోపియా నాయక్ తండాకు రహదారులు లేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. గ్రామాభివృద్ధి శాఖ ,రోడ్డు భవనాల శాఖ మంత్రులను సీఎం సమన్వయం చేసి రహదారుల సమస్యలను పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు పద్మజా రెడ్డిఓ నియోజకవర్గ ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, జిల్లా నాయకులు నంబి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కురువ రమేష్, పార్టీ మండల అధ్యక్షులు దశరథ్, గ్రామ సర్పంచ్ మానస దశరథ్, పి ఆర్ డి ఈ లక్ష్మణ్ గౌడ్ , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబటిపల్లి సింగిల్ విండో సీఈఓ పాండు సస్పెండ్ ఉత్తర్వులు జారీ





**లింగాల, సూర్య న్యూస్:** అవినీతి అక్రమాలకు పాల్పడ్డ ఆరోపణలను ఎదుర్కొంటున్న అంబటిపల్లి సింగిల్ విండో సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న పాండును సస్పెండ్ చేస్తూ జిల్లా సహాయ అధికారి రఘునాథరావు శనివారం ఉత్తర్వులను జారీ చేశారు. రైతులకు అందాల్సిన రుణమాఫీ ఫలాలను అడ్డుకుంటూ, రికార్డుల్లో అక్రమాలకు పాల్పడినందుకు గాను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. సీఈవో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు రావడంతో, జిల్లా సహకార అధికారి విచారణ చేశారు. గడ్డ మురళి 14 నెలల పాటు లెడ్జర్ అప్?డేట్ చేయకుండా కావాలనే ఆలస్యం చేసి, రైతుకు రావలసిన రుణమాఫీని రాకుండా చేశారని వెల్లడయింది. కాట్రావత్ రాంజీ డే-బుక్?లో నగదు జమ చేయకుండా సొసైటీ బైలాస్?ను ఉల్లంఘించారు. అదేవిధంగా రామచంద్రయ్యకు చెందిన మ్యాన్యువల్ మరియు డిజిటల్ రికార్డుల్లో తేడాలు చూపిస్తూ దాదాపు రూపాయలు 74,000 కు పైగా నిధులలో అవకతవకలకు పాల్పడ్డారని పేర్కొంటూ అధికారులు సస్పెన్షన్ ఉత్తర్వులను జారీ చేశారు.

**కాంగ్రెస్ ప్రజా పాలనలో అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట : గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అచ్యుతారెడ్డి :** కాంగ్రెస్ ప్రజా పాలనలో అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పారదర్శకంగా పాలన అందిస్తున్నదని అంబటిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుత రెడ్డి అన్నారు. లింగాల మండలం అంబటి పల్లి సింగిల్ విండో సీఈవో పాండు ను విధుల నుంచి సస్పెండ్ చేసినందున హర్షం వ్యక్తం చేస్తూ అంబటిపల్లి గ్రామంలో రైతులు కాంగ్రెస్ నాయకులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక ఎవరైనా సరే బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినా, రైతుల హక్కులను కాలరాసినా ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవినీతి అక్రమాలకు తావు లేకుండా అధికారులు ప్రభుత్వ లక్ష్యం సిద్ధించే విధంగా చూడాలన్నారు. అవినీతి కారణంగానే సీఈఓ ను సస్పెండ్ చేయడం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో సింగిల్ విండో సిబ్బంది సేవలు సక్రమంగా అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబట్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సలుకూటి అచ్యుతా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటస్వామి,కస్తూరి జగదీశ్వర్, దేశమోని పర్వతాలు,తొల్ల స్వామి బండపల్లి వెంకట స్వామి, దేశమోని వెంకటయ్య, రాగి జానకి, రెడమోని పరంధాములు, గన్యాగుల రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు డివిజన్లు పెంచాలి

- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు డబ్లు పి 1880/2026 ఉత్తర్వులను అమలు చేయాలని దళిత గిరిజన సంఘాల డిమాండ్




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో న్యాయమూర్తి జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి సమక్షంలో డబ్ల్యు.పీ. నెం. 1880 ఆఫ్ 2026 పై ఈ నెల 21న విచారణ జరిగిందని శనివారం రవి రాథోడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో పిటిషనర్గా రామావత్ రవి రాథోడ్ హాజరుకాగా, పిటిషనర్ తరపున అడ్వకేట్ తీగల రామ్ ప్రసాద్ వాదనలు వినిపించారు. మహబూబ్?నగర్ మునిసిపల్ కార్పొరేషన్?లో షెడ్యూల్డ్ ట్రైబ్ జనాభా పెరుగుదలకు అనుగుణంగా వార్డుల రిజర్వేషన్ పెంచకపోవడం చట్టవిరుద్ధమని పిటిషన్?లో ప్రధానంగా పేర్కొన్నారు. వాదనలు విన్న హైకోర్టు, పిటిషనర్ సమర్పించిన 20 న ప్రతినిధిత్వాన్ని పరిగణనలోకి తీసుకుని, ఎస్టీ జనాభా పెరుగుదల మేరకు వార్డుల రిజర్వేషన్ పెంపుపై చట్టబద్ధంగా నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. పిటిషనర్?కు వినికిడి అవకాశం కల్పించి 10 రోజుల లోపు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని కోర్టు మధ్యంతర ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 18 కు వాయిదా వేసిందని తెలిపారు. శనివారం మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్లో గిరిజన విద్యార్థి సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామావత్ రవి రాథోడ్ మాట్లాడుతూ మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెరిగిన గిరిజన జనాభాకు అనుగుణంగా వార్డుల రిజర్వేషన్లను పునర్వ్యవస్థీకరించాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక ఉత్తర్వులను దళిత, గిరిజన సంఘాలు సాదరంగా స్వాగతిస్తున్నాయి అన్నారు. రిజర్వేషన్ల పెంపు ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం గిరిజనులకు కేటాయించిన వార్డుల సంఖ్యను పెంచాలని, అప్పుడే గిరిజన సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో దళిత, గిరిజన సంఘాల ముఖ్య నాయకులు కంచమీ లక్ష్మణ్ ఎస్సీ ఎస్టీ డీవీఎంసీ మెంబర్, ఏం రఘువీర్ సింగ్ కార్యనిర్వాహక కార్యదర్శి జిల్లా గిరిజన సేవా సంఘం, దళితుల యువ నాయకులు నవీన్ కుమార్, దాసరి మహేష్, శ్రీ గురు లోకా మసంద్ ట్రస్ట్ చైర్మన్ బావోజి రమేష్ రాథోడ్, ట్రస్ట్ సభ్యులు మూడవత్ సంతోష్ చౌహాన్, గిరిజన విద్యార్థి సేవా సంఘం నాయకులు రామచందర్, కె. మోహన్ రాథోడ్ పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి కింద రోడ్డు వేయాలని ఏఈని కోరిన : సర్పంచ్ మాజీ జెడ్పిటిసి



**మదనపురం సూర్య న్యూస్:** రైల్వే బ్రిడ్జి అజ్జకొల్లు దేవరపల్లి మధ్యలో రోడ్డు వేయాలని రైల్వే ఎఈ (ఇంజనీర్) మరియు మేనేజర్ మరియు కాంటాక్టర్ ని రెండు గ్రామస్తులు కోరడం జరిగింది. రైల్వే బ్రిడ్జి కింద రెండు సదుపాయం లేకపోవడం వల్ల రైతులకు విద్యార్థులకు చాలా ఇబ్బంది గురవుతున్నారు. బ్రిడ్జి కింద రోడ్డు వేస్తె రెకిందగ్రామాల ప్రజల కు మేలు జరుగుతుంది అని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఏఈ మీ ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించి త్వరలోనే రోడ్డు సదుపాయం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, సర్పంచ్ మల్లేష్ యాదవ్ , అజ్జకొల్లు,దేవరపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం ..

### గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్ వాసు రాథోడ్





**కోయిలకొండ సూర్య న్యూస్:** గ్రామపంచాయతీలో ఉన్న గిరిజనులతో ఐక్యంగా ఉండి రామన్నపల్లి తండా గ్రామపంచాయతీ ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని సర్పంచ్ వాసు రాథోడ్ తెలిపారు. శనివారం మండలంలో ఉన్న రామన్నపల్లి గ్రామపంచాయతీ లోని నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డితో కలిసి సర్పంచ్ వాసు రాథోడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీలో ఉన్న గిరిజనులకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేయడమే నా లక్ష్యమని ఆయన తెలియజేశారు. అదేవిధంగా గిరిజనులకు సేవ చేయడమే నా లక్ష్యమని ఆయన హామీ ఇచ్చారు. గిరిజనులకు ఏ సమస్య వచ్చినా నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే అట్టి సమస్యను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. గ్రామపంచాయతీలో ఉన్న గిరిజన తండాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ,గ్రామ ఉపసర్పంచ్ భాస్కర్, వార్డ్ మెంబర్లు నీలియ నాయక్, మోహన్ నాయక్, చిన్నమ్మ , కవిత, సరోజ , పి సంతోష్, నీలమ్మ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సోయల్, తాండ పెద్దలు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులలో గర్భకోశక వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..



**వెల్దండ సూర్య న్యూస్ :** పశువులలో గర్భ కోశ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని. మండల పశు వైద్య అధికారిలు శ్యాంసుందర్. సంతోష్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని. పోతేపల్లి గ్రామంలో. నాగర్ కర్నూల్ జిల్లా పశుసంవర్ధక శాఖ. డి ఎల్ డి ఏ మహబూబ్నగర్ ఆధ్వర్యంలో చికిత్స శిబిరం నిర్వహించారు ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కొండల్ యాదవ్ ప్రారంభించారు అనంతరం పశు వులకు. గర్భకోశ. నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా రైతులకు. తమ పశువులు రోగాల బారిన పడకుండా ఉచిత మినరల్ మిక్సర్. అవసరమగు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్. శారద బాలయ్య గౌడ్. పశు వైద్య సిబ్బంది . సురేష్ రెడ్డి. గోపాలమిత్రలు. సాయిబాబు. మొగులయ్య. బాలయ్య. మురళీధర్ రెడ్డి. వార్డు సభ్యులు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి DNR ఆర్థిక చేయూత



**ఊర్కొండ, సూర్య న్యూస్ :** మండలంలోని గుడిగాని పల్లి గ్రామానికి చెందిన కావలి చంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుమారుడు కావలి నర్సింహా మరియు మనుమడు మనుమరాలుతో పాటు మాజీ సర్పంచ్ రజిత కృష్ణయ్య, నాయకులు వార్డు సభ్యులు నిలమ్మ, శేఖర్. ఆంజనేయులు, పోలె శ్రీ రాములు మన్నెం, జంగయ్య, మహేందర్, బాబు, కావలి బాలస్వామి, మొగులయ్య, బాల్ చంద్రి, తదితరులు ఉన్నారు.

## గ్రామాల సమస్యలపై ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ఊర్కొండ: సూర్య న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాల సమస్యలపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ని కలిసి గ్రామంలో ఉన్న సమస్యలపై మాట్లాడమన్నారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సమస్యలపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడడం జరిగిందిని అన్నారు.కార్యక్రమంలో గునగుంటపల్లి సర్పంచ్ రమేష్ నాయక్, నాయకులు మనోహర్ రెడ్డి. వహీదోద్దీన్. శ్రీను.మధు రెడ్డి తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా పాలన లక్ష్యం

**- గ్రామాల అభివృద్ధితోనే తెలంగాణ రాష్ట్రం పురోభివృద్ధి**

**- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**- ఎమ్మెల్యేను సన్మానించిన లింగాల సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య**






లింగాల, సూర్య న్యూస్ : గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల అటవీ గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం లింగాల మేజర్ గ్రామపంచాయతీ సచివాలయంలో సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, సర్పంచులు సమన్వయంతో బాధ్యత యువతంగా పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెంది తెలంగాణ రాష్ట్రం పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల ఫలాలు అట్టడుగును ఉన్న నిరుపేదలకు అందే విధంగా సర్పంచులు కృషి చేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది అన్నారు. ప్రజలు ఎంతో నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీని ఆదరించి సర్పంచులుగా గెలిపించారని వారి ఆశలను ఒమ్ము చేయకుండా పనిచేసినపుడే వారి హృదయాలలో చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. గ్రామంలోనే ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను పారదర్శకంగా వినియోగించుకొని గ్రామాభివృద్ధిలో అందరిని భాగస్వాములను చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని అన్నారు.నల్లమల ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అచ్చంపేట నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల అవసరాల దృష్ట్యా అధిక నిధులను తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేలా చూస్తున్నామన్నారు. గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తానని చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం రాజకీయ అతీతంగా గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ అధ్యక్షులు రంగనేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ పాల్గొన్నారు.

# బాలసదన్ కొత్త భవనం ప్రారంభం





**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మెట్టుగడ్డలోని స్టేట్ హోమ్ ప్రాంగణంలో బాలికల కోసం నిర్మించిన కొత్త బాలసదన్ భవనాన్ని శనివారం మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్భిథో కలిసి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రూ.1.34 కోట్ల వ్యయంతో ఈ బాలసదన్ భవనం నిర్మించబడింది. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, బేటీ బచావో -- బేటీ పడావో పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం పిల్లలకు నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ, అవగాహన కార్యక్రమలు నిర్వహిస్తున్నారని తేలిపారు తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు బాలసదన్ ఒక ఇంటిలా మారుతుందని, ఇక్కడ వారికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేకంగా బాలికలు పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్న డీకే అరుణ, బాలసదన్?ల ద్వారా వారికి సమతుల్యమైన ఆహారం, ఆరోగ్య పరీక్షలు, విద్య అందిస్తూ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నామని అన్నారు. మంచి ఇంజనీరింగ్ డిజైన్ తో భవనాన్ని నిర్మించిన జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, ఇంజినీర్లను ఆమె అభినందించారు. బాలసదన్ పరిసరాలను శుభ్రంగా ఉంచి, మొక్కలు నాటి హరితవనం పెంచాలని అధికారులను సూచించారు. అలాగే అనాథ పిల్లల దత్తత ప్రక్రియను సక్రమంగా నిర్వహిస్తూ వారికి కొత్త కుటుంబాలు లభించేలా కృషి చేస్తున్న మహిళా అభిరుధి శిశు సంషేక్మా శాఖా సిబందినీ ఎంపీ గారు ప్రశంసించారు. తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించి బాలసదన్?లో చేర్చి, వారికి ఆహారం, ఆరోగ్యం, విద్య అందించి వారి స్వర్ణ భవిష్యత్తుకు బాటలు వేయాలని అధికారులకు సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ, బాలసదన్?లో నివసిస్తున్న అనాథ పిల్లలకు ఎటువంటి లోటు లేకుండా అన్ని విధాలుగా సంరక్షణ అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం మాట్లాడుతూ, బాలసదన్?లో నివసిస్తున్న బాలికలు కొందరు ఇద్దరు తల్లిదండ్రులను కోల్పోయినవారు, మరికొందరు కుటుంబ పరిస్థితులు, నేర నేపథ్యాల కారణంగా అనాథలైనవారు లేదా కుటుంబాలు విడిచిపెట్టిన అర్ధ అనాథలని తెలిపారు. ఈ బాలికలకు కేవలం భోజనం, నివాసం, దుస్తులు మాత్రమే కాకుండా విద్య, వైద్య సదుపాయాలు కూడా అందిస్తున్నామని చెప్పారు. ఈ రోజు జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపి గారు పిల్లలతో పాటు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్?,విద్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామచంద్రం TGEWIDC ఈ రామచంద్రం ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మలక్ పేట్ యశోద ఆసుపత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స..

**- రోగి ప్రాణాలు కాపాడిన వైద్యులు వివరాలు వెల్లడి.**



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** హైదరాబాద్ లోని మలక్ పేట్ యశోద హాస్పిటల్ వైద్యులు సకాలంలో స్పందించి వాస్క్యులర్, ప్లాస్టిక్ సర్జరీలతో రోగి ప్రాణాలను కాపాడారు. ఈ సందర్భంగా శనివారం కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. శాస్త్ర చికిత్స కు సంబంధించిన వివరాలను ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ ఎం వి చంద్రమౌళి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదురలు వెల్లడించారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లి మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన జంగయ్య జాజాల(56)అను వ్యక్తి గత సంవత్సరం అక్టోబర్ 11న గ్లాస్ కటింగ్ మిషన్ వల్ల కుడి చేతికి తీవ్రమైన గాయం అయ్యింది. వెంటనే జంగయ్యను కుటుంబ సభ్యులు స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించారు. అయినప్పటికీ రక్త ప్రవాహం ఆగకపోవడం వల్ల పరిస్థితి మరింత కిష్టతరమైంది. అక్కడినుండి యశోద హాస్పిటల్ మలక్ పేట్ తరలించారు. రోగి జంగయ్యను పరిశీలించిన వైద్యులు పరీక్షల్లో కుడి బ్రాకియల్ ఆర్టరీలో రక్త ప్రవాహం ఆగిపోయినట్లు గుర్తించి అరుదైన శాస్త్ర చికిత్స చేసి జంగయ్య చేతిని నయం చేశారు. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఒకటైన అక్యూట్ లింబ్ ఇస్కీమియా( రక్తనాళం మూసుకుపోవడం) వల్ల చేతి లేదా కాలి భాగానికి రక్తప్రవాహం ఆగిపోవడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి పరిస్థితులలో తక్షణమే చికిత్స చేయకపోతే ఆ అవయవం పనితీరు కోల్పోవడం లేదా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంటుందని వైద్యులు రంజిత్ కుమార్, చంద్రమౌళి తెలిపారు. ఇది అత్యంత క్లిష్టమైన, ప్రాణాపాయకరమైన కేసు అని అన్నారు. వాస్క్యులర్ బైపాస్, ప్లాస్టిక్ సర్జరీలతో రక్తప్రవాహాన్ని పునరుద్ధరించి చేతి పనితీరును కాపాడగలిగామని వైద్యులు రంజిత్ కుమార్ , చంద్రమౌళి పేర్కొన్నారు. కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్, యశోదా హాస్పిటల్, మలక్‌పేట్ ఫలితం : శస్త్రచికిత్స అనంతరం రోగిని ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో జాగ్రత్తగా పర్యవేక్షించారు. రక్తప్రవాహం సక్రమంగా పునరుద్ధరించబడింది, చేతి మృదువైన కండరాలు, కణజాలాన్ని పునరుద్ధరించేందుకు చేసిన సాఫ్ట్ టిష్యూ గ్రాఫ్టింగ్ విజయవంతమయ్యింది. రోగి పరిస్థితి స్థిరంగా ఉండి, 16/10/2025న ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు. ఇంట్లో సాధారణ ఆహారం తీసుకోవాలని, సూచించిన మందులు (యాంటీ బయెటిక్స్, యాంటీ కాగ్యులెంట్స్, స్టాటిన్లు, ఐరన్ సప్లిమెంట్లు) క్రమం తప్పకుండా వాడాలని, ఒక వారం తర్వాత ఔట్ పేషెంట్ విభాగానికి వచ్చి పరీక్ష చేయించుకోవాలని వైద్యులు సూచించారు. యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందన : ఈ కేసు ద్వారా యశోదా హాస్పిటల్, మలక్‌పేట్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక వాస్క్యులర్, ప్లాస్టిక్ సర్జరీ సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, తక్షణ అత్యవసర సేవల సామర్థ్యం స్పష్టమవుతుంది. సకాలంలో నిర్ధారణ, వేగవంతమైన నిర్ణయం, నిపుణులైన వైద్యుల శస్త్రచికిత్సల ద్వారా రోగి ప్రాణాలను కాపాడగలిగామని తెలిపారు. సమావేశంలో ఏ. వాసు కిరణ్ రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది, రోగి జంగయ్య తదితరులు ఉన్నారు.

## ఉన్నతాధికారులకు సమ్మె నోటీసులు అందజేత





**పాలమూరు సూర్య న్యూస్:** ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె నోటీసులను సిఐటియు ఆధ్వర్యంలో శనివారం జిల్లా అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్ , అంగన్వాడి పిడి జరీనా బేగం, మెడికల్ అండ్ హెల్త్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శశికాంత్, గ్రామపంచాయతీ డి పి ఓ వెంకట్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి నరసింహులు , డిస్టిక్ లేబర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రఘువీర్ కు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు ఖమర్ అలీ, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్, ఆశ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ, ఐకెపి వివో ఏ రాష్ట్ర నాయకురాలు సుమా,వీ ఓ ఏ ల జిల్లా కార్యదర్శి రమేష్ ,ఆది విష్ణువర్ధన్ శేఖర్ పాల్గొన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి ,నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక హక్కులను హరించడం దుర్మార్గమని, విద్యుత్తు సవరణ చట్టము 2025 ఉపసంహరించాలని, పేదలకు పని గ్యారెంటీ కల్పిస్తున్న ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఏ చట్టాన్ని కొనసాగించాలని, విత్తన సవరణ బిల్లును ఉపసంహరించాలని, ప్రభుత్వ రంగ సంస్థలైన అన్నింటిని ప్రభుత్వమే కొనసాగించాలని, ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని ,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని హిమాల సాధన కోసం సమ్మె చేస్తున్నామని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పనులను వేగవంతంగా చేపట్టాలి... మండల అభివృద్ధి అధికారి రాఘవ.



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** గ్రామాల్లోని కూలీలకు పనులు కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ఉపాధి హామీ పనులను వేగవంతంగా చేపట్టాలని మనపాడు మండల అభివృద్ధి అధికారి రాఘవ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరిగేందుకు అధికారం చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. నర్సరీ లను ఏర్పాటు చేసి మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని వచ్చే వానకాలం సీజన్ నాటికి ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 5000 మొక్కలు తగ్గకుండా నర్సరీలో ఉండే విధంగా చూడాలని వారు తెలిపారు. పరిశుభ్రత డ్రైనేజీ మురికి కాలువలు లేకుండా చూడాలని. గ్రామాల్లోని ఏమైనా సమస్యలుంటే స్థానికంగా ఉండే పరిష్కరించాలని లేనియెడల మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు ర్యాలంపాడు నూతన పునరావాస కేంద్రం లోనీ సమస్యలపై పరిష్కారంకి వినతి పత్రం అందించిన ధరూర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి సర్పంచ్ వెంకట్రామిరెడ్డి




**ధరూర్ సూర్య న్యూస్:** మండలం పరిధిలోని ర్యాలంపాడ్ గ్రామ నూతన పునరావాస కేంద్రం లోనీ సమస్యలు పరిష్కరించి మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించాలని ధరూర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ర్యాలంపాడ్ గ్రామ సర్పంచ్ వెంకట్రామ్ రెడ్డి ,ఉప సర్పంచ్ గోవిందు జిల్లా కలెక్టర్ సంతోష్ కి అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ, నర్సింగ రావుకి, ఆర్డిఓ కి వేరు వేరు గా కలిసి వినతి పత్రం అందజేశారు. పునరావాస కేంద్రం లో ఉన్న సమస్యలు పరిష్కరించి గ్రామం లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చింతలకుంట సర్పంచ్ రాజశేఖర్, బాలు, అధికారులు గ్రామస్థులు ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా: ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటానని ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప అన్నారు. గండీడ్ మండలం జిన్నారం తండా గ్రామానికి చెందిన గిరిజన మోర్చా నాయకులు కాట్రావత్ గంగ్య నాయక్ అనారోగ్యంతో గచ్చిబౌలిలోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ఆయనను ఆసుపత్రిలో పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని వారికి సూచించారు. తక్షణ సహాయంగా 50 వేల రూపాయలు గంగ నాయక్ భార్య పల్లవికి అందజేశారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి..

- బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించిన..
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..



**వెల్దండ, సూర్య న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే. కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు శనివారం. మండల పరిధిలోని గానుగట్టు తాండ గ్రామంలో నాలుగు కోట్ల 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మౌనిక లచ్చిరాం తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శిలాఫలకానికి రిబ్బన కట్ చేసి టెంకాయలు కొట్టి పనులను ప్రారంభించినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆమనగల్లు నుండి ఉధృతంగా వాగుపారే గానుగట్టు తాండ బ్రిడ్జ్ కూలి పోవడానికి సిద్ధంగా ఉండడంతో అదే స్థానంలో నూతన బ్రిడ్జికై ప్రతిపాదనలు తయారుచేసి అనుమతులు తీసుకొని ప్రారంభించడం జరిగిందని ప్రజల క్షేమం సంక్షేమం వారి అభివృద్ధి కోసం నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని అనేక కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ య న్నం భూపతిరెడ్డి. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ . మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్ . తహసిల్దార్ కార్తీక్ కుమార్. మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్. పర్వత్ రెడ్డి. ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి. సర్పంచ్ గన్యా నాయక్. సింగల్ విండో డైరెక్టర్. వెంకటయ్య గౌడ్. నాయకులు హరికిషన్ నాయక్. వెంకట్ రెడ్డి .రషీద్. పుల్లయ్య.. శంకర్ నాయక్. లక్ పతి నాయక్ . పురుషోత్తం. చారి భరత్ గౌడ్ ఉన్నారు.

# బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

- ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ యూత్ జిల్లా అధ్యక్షులు నేనావత్ వెంకటేష్ సన్మానం



**లింగాల, మేజర్ న్యూస్:** కుల సంఘాలకు అండగా నిలిచి వారి జీవనోపాధికి తోడ్పాటు అందిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందిస్తున్నదని అందులో భాగంగా బంజారుల అభివృద్ధికి బాసటగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం లింగాల గ్రామ సచివాలయంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యువజన జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మండల కేంద్రమైన లింగాల మేజర్ గ్రామపంచాయతీ ఆరో వార్డు సభ్యులు నేనావత్ వెంకటేష్ నాయక్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారా సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షస్తూ భవిష్యత్ తరాలకు అందజేయడానికి కృషి చేయాలని సూచించారు. బజారుల అభివృద్ధి కార్యక్రమాలలో యువతను భాగస్వాములు చేయాలన్నారు. చేస్తానని అన్నారు. బంజారాల అభివృద్ధి కోసం అనునిత్యం తాను కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బంజారా నాయకులు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే కుచుకుల రాజేష్ రెడ్డి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కూచికుల్ల రాజేష్ రెడ్డి అన్నారు, మండలంలోని గడ్డంపల్లి గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు, మహిళా సమాఖ్య కార్యాలయ భవనానికి పూజ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు, సర్పంచి వెన్నెల శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ చైర్మన్ రమణ రావు ఉప సర్పంచులు వార్డ్ మెంబర్లు సభ్యులు తెలకపల్లి మండల నాయకులు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు మాజీ సింగల్ ఇండో వైస్ చైర్మన్ మమ్మీల పెల్లి యాదయ్య పెద్దపెల్లి వెంకటయ్య గౌడ్ భాస్కర్ రెడ్డి గడ్డంపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెద్ద కార్పాముల గాంధీనగర్ పాఠశాలలో స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ.

- దాత పరుమళ్ళ లక్ష్మీకాంతరెడ్డిని అభినందించిన సర్పంచ్ జలాల్ చిట్టెమ్మ శివుడు.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని పెద్ద కారుపాముల గాంధీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శ్రీమతి జలాల్ చిట్టెమ్మ శివుడు స్నేహితుడు పరుమాల సంతోష్ కుమార్ రెడ్డి పెద్ద కుమారుడు చి. వశిష్టా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి తాత పరుమాల యాదగిరి రెడ్డి ఈ దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జలాల్ చిట్టెమ్మ శివుడు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన దాత పరుమాల యాదగిరి రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్య అందుతున్నదని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి తమ పిల్లలను ఇక్కడే చదివించాలని గ్రామస్థులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ యువకులు, పెద్దలు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెరగడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల పట్ల విశ్వాసం మరింత బలపడిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మురళి, బిజెపి మండల దళిత మోర్చా అధ్యక్షులు సాతాని శ్రీను, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, బేడ బుడగ జంగం రాష్ట్ర నాయకులు నడిగొండ కృష్ణయ్య, వార్డు నెంబర్లు మేకల శివ, శ్రీనివాసులు ప్రజలు పాల్గొన్నారు.

## జీవో నెంబర్-25 రద్దు చేయాలి : జిల్లా పిఆర్టియు తెలంగాణ డిమాండ్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్-25ను సవరించి, ప్రాథమిక పాఠశాలల్లో విద్యా బలోపేతానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా పిఆర్టియు తెలంగాణ గౌరవ అధ్యక్షులు అమరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్. సాయి రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుత కాలంలో ఉపాధ్యాయులకు బోధన కంటే బోధనేతర పనులే ఎక్కువగా అప్పగించబడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలలో ఒకే ఉపాధ్యాయుడు ఐదు తరగతులకు సంబంధించి 18 పాఠ్యాంశాలను బోధించడం, వర్క్‌బుక్స్ నిర్వహించడం వల్ల సమయం పూర్తిగా వృథా అవుతోందని తెలిపారు. దీని కారణంగా నిజమైన బోధన జరగడం లేదని పేర్కొన్నారు. ఇదే కాకుండా ప్రతిరోజూ జూమ్ మీటింగ్‌లు, వివిధ కార్యక్రమాలు, ఆన్‌లైన్ FRC, FLN, FLS, FA పరీక్షల నివేదికలు సేకరించడం వంటి పనులతో ఉపాధ్యాయులు పూర్తిగా బోధనకు దూరమవుతున్నారని విమర్శించారు. లైబ్రరీ పీరియడ్ పేరుతో కూడా ఉపాధ్యాయులను తరగతి బోధన నుంచి ప్రభుత్వం దూరం చేస్తోందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో జీవో నెంబర్-25 ప్రకారం బోధన చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్-25ను రద్దు చేసి, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, యుపిఎస్ పాఠశాలల్లో తెలుగు పండిత పోస్టులను, పిఎస్ పాఠశాలల్లో అదనపు ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేస్తూ రేషనలైజేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సూచించిన విధంగా ప్రతి తాండా, ప్రతి గ్రామంలో ఒక ఉపాధ్యాయ పోస్టు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రాథమిక విద్య పటిష్ఠంగా ఉంటేనే ఉన్నత తరగతుల విద్య కూడా బలపడుతుందని వారు పేర్కొన్నారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ఎం.వి. రామన్ ఉన్నత పాఠశాల నందు శనివారం ప్రిన్సిపల్ ఆన్సీ శ్రీధర్ గౌడ్ అధ్యక్షతన జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మున్సిఫ్ కోర్టు జడ్జి జె. శిరీష ముఖ్య అతిథిగా హాజరై, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు, చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, ఫోక్సో చట్టం, గృహహింస నివారణ చట్టం, అలాగే బాలబాలికల ఉన్నత విద్య అవకాశాలపై వివరించారు. ప్రిన్సిపల్ ఆన్సీ శ్రీధర్ గౌడ్ గారు మాట్లాడుతూ నేటి సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థినులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. పాఠశాల చైర్మన్ డా. ఎం. శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులు విలువలను పాటిస్తూ నైతికంగా జీవించాల్సిన అవసరాన్ని వివరించారు. నేరాలకు పాల్పడితే చట్టం కఠినంగా శిక్షిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాములు బాలికలకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆదర్శంగా ఎదగాలని అన్నారు. సీనియర్ లాయర్ నారాయణ గౌడ్ సివిల్ కేసులు, క్రిమినల్ కేసుల మధ్య తేడాలను వివరించారు. అలాగే ఆత్మకూరు పట్టణ సబ్ ఇన్?స్పెక్టర్ జయన్న మోటార్ వెహికల్ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా. ఎం. శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపల్ ఆన్సీ శ్రీధర్ గౌడ్ , జడ్జి జె. శిరీషా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాములు, ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్ గారు, సీనియర్ న్యాయవాదులుగంగాధర్ గౌడ్, నారాయణ గౌడ్, ముక్తేశ్వర్ సబ్ ఇన్స్పెక్టర్ జయన్న, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామ సభకు గ్రామ ప్రజలు సహకరించాలి సర్పంచ్ గులాబీ రాణి

**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల పరిధిలోని గట్ల కానాపురంలో శనివారం తొలి గ్రామ సభ విజయవంతమైనట్లు గ్రామ సర్పంచ్ గులాబీ రాణి అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకరించాలని గులాబీ రాణి అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకరించాలని సర్పంచ్ గులాబి రాణి అన్నారు ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు గ్రామంలో నీ ప్రతి వార్డులో సమస్యలను అడిగి తెలుసుకున్నానని త్వరలోనే గ్రామ సమస్యలను తీర్చిదిద్దుతామన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## వాహనదారులు హెల్మెట్ ధరించాలి

### - ఎస్సై జయన్న

**ఆత్మకూరు /సూర్య న్యూస్:** వాహనదారులు హెల్మెట్ ధరించాలని ఆత్మకూరు ఎస్సై జయన్న అన్నారు. శనివారం పట్టణంలోని బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో రోడ్డు భద్రత వారోసాల సందర్భంగా ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తానని ప్రమాణాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శివ స్వాములు పట్టణ ప్రజలు ప్రముఖులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత పై ప్రభుత్వ కళాకారుల అవగాహన కార్యక్రమలు

**ఇటిక్యాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ అధికారి ఆరిఫ్ ఉద్దీన్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై మరియు ఓటు అవగాహన కార్యక్రమం పై తెలంగాణ సాంస్కృతి సారధి ప్రభుత్వ కళాకారుల జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రాహుల్,కేశవులు.హజరత్ స్వామి తమ ఆట పాట మాటలతో ప్రజలకు ఓటు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యాసంస్థల సొసైటీ లక్ష్యశీ

### - టీఎంఆర్ఈఐఎస్ సెక్రటరీ. షఫీఉల్లా



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ లక్ష్యమని టీఎంఆర్ఈఐఎస్ (TMREIS) సెక్రటరీ బీ షఫీఉల్లా పేర్కొన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కె.డి.ఆర్ నగర్‌లో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ (టీఎంఆర్) జూనియర్ కళాశాలను టీఎంఆర్ఈఐఎస్ (TMREIS) సొసైటీ కార్యదర్శి షఫీవుల్లా, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, వారి విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా టీఎంఆర్ఈఐఎస్ (TMREIS) సెక్రటరీ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ సొసైటీ లక్ష్యమని చెప్పారు.2016లో ప్రారంభమైన ఈ సొసైటీ పదేళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి సమాజ మార్పులో భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేయకుండా ఉన్నత చదువులను కొనసాగించాలని సూచించారు.ఇంటర్ తర్వాత నిర్వహించే వివిధ ప్రవేశ పరీక్షల (Entrance Exams) గురించి అవగాహన కలిగి ఉండాలని, ఉన్నత విద్యలో రాణించాలని దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం విద్యార్థులకు రెసిడెన్షియల్ సొసైటీ ద్వారా మంచి సదుపాయాలను కల్పిస్తోందని,విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకుని, వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం కష్టపడాలని కోరారు.చదువును ఎక్కడా ఆపకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ సొసైటీ పరిధిలోని అన్ని పాఠశాలలు కళాశాలలో 100% అడ్మిషన్లు అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.100% అడ్మిషన్లు కావడమే కాకుండా 100% అత్యుత్తమ ఫలితాలను కూడా సాధించే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రుల్లో సిబ్బంది నమ్మకాన్ని ఆత్మవిశ్వాసాన్ని కలగజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల కన్నా ప్రభుత్వ రెసిడెన్షియల్ సొసైటీలలో సిబ్బంది మంచి కేర్ తీసుకొని విద్యార్థులకు బోధిస్తున్నట్లు చెప్పారు.తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ సొసైటీ పాఠశాలలు కళాశాలల్లో విద్యార్థులకు మంచి సదుపాయాలు అందిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు అత్యున్నత శిఖరాలను అధిరోహించే విధంగా విద్యను అందించాలని ప్రిన్సిపల్స్ కు కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ సొసైటీ పాఠశాలలు కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.అనంతరం మైనారిటీ రెసిడెన్షియల్ సొసైటీ సిబ్బంది టీజీఎమ్ఆర్ఐఎస్ సెక్రటరీని, జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు.జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, ఆర్ ఎల్ సి ఖాజా, కేడిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హవిలా రాణి, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## రాజకీయాలకు పునాది యూత్ కాంగ్రెస్

- సోషల్ మీడియా ప్రచారలో యూత్ కాంగ్రెస్ ముందుండాలి
- పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు పని చేయాలి
- పార్టీ కోసం రోజు రెండు గంటల కేటాయించారు
- భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ గారిని చేసేంతవరకు విశ్రమించకూడదు
- జిల్లా యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** యూత్ కాంగ్రెస్ నుంచి మొదలైన రాజకీయాలు చాలా పటిష్టంగా ఉంటాయని రాజకీయాలకు యూత్ కాంగ్రెస్ పునాది లాంటిదని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం వనపర్తి పట్టణంలోని ఎంవైఎస్ ఫంక్షన్ హాల్ లో వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.యువకులు అనుకుంటే దేనినైనా సాధించగలరని వనపర్తి జిల్లా పరిధిలోని యూత్ కాంగ్రెస్ లో ఉన్న ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని వారన్నారు.అవినీతిమయమైన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు చేస్తుందని అలాంటి వాటిని యూత్ కాంగ్రెస్ యువకులు ఎప్పటికప్పుడు ఖండిస్తూ సోషల్ మీడియాలో చురుగ్గా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ గారిని చేసేంతవరకు నిర్విరామంగా కృషి చేయాలని అందులో యువతనే ప్రధాన పాత్ర పోషించాలని ఎమ్మెల్యే యువకులకు సూచించారు.ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో 40 మందికి పైగా సర్పంచులు యువకులేనని కాంగ్రెస్ పార్టీ యువకులకు అంత ప్రాధాన్యత ఇస్తుందని గమనించాలని వారు పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువకులు నెలకు మారు యూత్ సమావేశాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రత్యక్ష రాజకీయాలపై ఆసక్తి ఉన్న యువకులకు సర్వేల ఆధారంగా అవకాశం ఇవ్వబడుతుందని ఎమ్మెల్యే సూచించారు.గ్రామాల్లో రైతు కూలీలతో మమేకమైపోయి గ్రామాల్లోని సమస్యలను తెలుసుకొని తీర్చడంపై దృష్టి సారించాలన్నారు.జిల్లాల పునర్విభజన పై అవగాహన లేని కొందరు దీ=నా నాయకులు జిల్లాల రద్దు అంటూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని అలాంటి వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే సూచించారు.బేద అభిప్రాయాలు ఎన్ని ఉన్నా అందరూ కలిసి పనిచేసే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడాలని ఆయన పేర్కొన్నారు.విత్ ఐవైసీ యాప్ ను ఉపయోగించి మనం చేసే కార్యక్రమాలను నమోదు చేయాలన్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి,, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జి సయ్యద్ ఖలీద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మాజీద్ , వనపర్తి జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య , శివాంత్ రెడ్డి , సుకన్య, నియోజకవర్గంలోని ఆయా మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్

- రాయితీ పథకాలను ఎత్తేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది
- రూ.77 లక్షల13వేల రాయితీ ఉపకరణాల పంపిణీ
- రైతులకు రాయితీ ఉపకరణాల పంపిణీలో వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ ఆది నుంచి రైతు పక్షపాతిగానే పనిచేస్తుందని రైతు రుణమాఫీ, రాయితీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ, రాయితీపై విత్తనాల పంపిణీ, ఎరువుల పంపిణీ, డ్రిప్పు పైపుల పంపిణీ, స్పింకులర్ల పంపిణీ, ట్రాక్టర్ల పంపిణీ, కల్టివేటర్లు, రోటవేటర్లు మందుల పిచికారి యంత్రాలు లాంటి అనేక ఉపకరణాలను రాయితీపై అందిస్తుందని వీటి ద్వారా రైతులకు దాదాపు రూ . 20వేల నుంచి 50 వేల రూపాయలు వరకు లబ్ధి చేకూరుతుందని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం వనపర్తి మండలం రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతులకు రాయితీపై వ్యవసాయ ఉపకారణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో పాలకులు రైతుల పేరున అనేక మోసాలు చేశారని, అందుకు నిలువెత్తు సాక్ష్యమే ఈ రాయితీ వ్యవసాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంను ఎమ్మెల్యే చెప్పారు.కేవలం రైతుబంధు పేరుతో రైతులకు లక్షల రూపాయలు ఆదా అయ్యే ఇలాంటి వ్యవసాయ ఉపకరణాలపై రాయితీలను ఎత్తేసి కేవలం రైతుబంధు పేరుతో ఆడంబరాలు ప్రచారాలు చేశారే తప్ప వారు రైతులకు చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మొదటినుంచి అన్నదాతల ఉపయోగార్థం కట్టిన ఎన్నో ప్రాజెక్టుల నుంచే నేటికి రైతులకు సాగునీరు అందుతుందని కేవలం కాలువలకు బొక్కలు పెట్టి మేము సాగునీరు తీసుకొచ్చామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు.గతంలో నిర్మించిన ప్రాజెక్టులకు బొక్కలు పెట్టి నీళ్లు తెచ్చామని పూలు చల్లిన నాయకులు రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పరమన్నారు. రైతులకు రుణమాఫీ విషయంలో పదేళ్ల కలలో లక్ష రూపాయల రుణమాఫీ చేయని వ్యక్తులు నేడు రుణమాఫీ గురించి అనవసరమైన మాటలు మాట్లాడడం విడ్డూరమన్నారు.రైతుల సౌకర్యార్థం వేలాడుతున్న విద్యుత్ తీగలు, స్తంభాలను, నియంత్రికులను ఇటీవల 50 కోట్ల రూపాయలు మంజూరు చేయించి సరి చేయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణకు, రద్దుకు తేడా తెలియని కొందరు నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ఒక్కో జిల్లా పరిధిలో మూడు నాలుగు నియోజకవర్గాలు కలిసి ఉండే పరిపాలన విధానానికి ఇబ్బందిగా ఉండడంతో అలాంటి జిల్లాలను పునర్వ్యవస్థీకరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అవగాహన లేని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారిని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.వనపర్తి వేరుశనగ పంటకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని ఇందుకు సంబంధించి వేరుశనగ పరిశోధన కేంద్రాన్ని గతంలో పెద్దమందడి మండలం వీరాయపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టామని వీటి పనులం కూడా అతి త్వరలోనే వేగవంతం చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘణపురం సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శారద, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ నిధులను సంపూర్ణంగా వినియోగించాలి

**- పి.యం. శ్రీ పాఠశాలల హెడ్ మాస్టర్ల కు కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశం**



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పీఎం శ్రీ పాఠశాలల కు మంజూరైన నిధులను సంపూర్ణంగా వినియోగించాలని శనివారం కలెక్టర్ వి.సి కార్యాలయంలో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కె జి బి వి ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో అన్నారు. పీఎం శ్రీ స్కీమ్ పరిధిలో ఉన్న పాఠశాలల లో యోగా , సైన్స్, గణిత ప్రయోగలకు కావలసిన పరికరాల కొనుగోలు, విద్యార్థులకు విజ్ఞాన, పరిశ్రమల అవగాహన పర్యటనలు, కళలు--హస్తకళల వంటి సహపాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాల నిర్వహణ కోసం మంజూరైన నిధులను సమయానికి, సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కేటాయించిన నిధులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగం కాకుండా మిగలకూడదని, ల్యాప్స్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు.పి.ఎం శ్రీ కింద 26 పాఠశాలలకు 20 రకాల గ్రాంట్ లకు సంబంధించిన బిల్లులు సోమవారం నాటికి ఆన్ లైన్ లో సమర్పించాలని ఆదేశించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో అన్ని కార్యక్రమాలు నిర్ణీత కాలవ్యవధిలో సక్రమంగా అమలయ్యేలా ప్రధానోపాధ్యాయులతో నిరంతర సమన్వయం పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)కు కలెక్టర్ సూచించారు. అవసరమైన మార్గనిర్దేశం అందిస్తూ పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఏ.ఎం.ఓ దుంకుడు శ్రీనివాస్,పి. ఏ.ఓ యాదగిరి, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నీ ప్రారంభించిన-ఎమ్మెల్యే



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని కొల్లూరులో పూలే,అంబేద్కర్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24,25వ,తేదీలలో రాష్ట్రస్థాయి నిర్వహిస్తున్న,ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంటును జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలు యువతలో మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని,ఇలాంటి పోటీలను క్రీడాకారులు వేదికగా చేసు కొని అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి పేరు తీసుకురావాలన్నారు.క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అనిరుద్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సేవియా నాయక్,ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, చందర్ నాయక్,మాజీ సర్పంచులు రాజు, రఘుగుప్త, ఖాజా మైనుద్దీన్, రామచంద్రయ్య, లింబ్యా నాయక్, రమేష్, ఏ.జగన్, కృష్ణాగౌడ్, బి.జగన్, ఎస్.కృష్ణ, రమేష్ గౌడ్, నీలకంఠ, ఆంజనేయులు, బాలకిష్టయ్య, వెంకటేష్, నరేష్, రవి, జహంగీర్, శేఖర్, గౌరయ్య, రాములుగౌడ్, రాజు, శ్రీను, క్రీడాకారులు గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తింపు లేని ఢిల్లీ ఇంటర్ నేషనల్ స్కూల్ పై చర్య తీసుకోండి

**- లంచగొండి ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ ఇన్చార్జి డిఇఓ ప్రవీణ్ కుమార్ ను తొలగించాలి -విద్యార్థి సంఘాల డిమాండ్**




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని నూతనంగా వస్తున్న ఢిల్లీ ఇంటర్నేషనల్ స్కూల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ. ఏఐఎస్ఎఫ్ డివైఎఫ్ఐ ఏఐవైఎఫ్ . గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ సంఘాల ఆధ్వర్యంలో శనివారం అడ్మిషన్ హాల్ లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి ఈ ఓ మరియు ఎం ఈ ఓ ల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా విద్యార్థులను మరియు వారి యొక్క తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఢిల్లీ ఇంటర్నేషనల్ స్కూల్ పై తక్షణమే చర్యలు తీసుకొని మహబూబ్ నుండి నుండి తరిమికొట్టాలని వారి డిమాండ్ చేశారు. ఏ ఐ ఎస్ ఎఫ్ రాజు, ఎస్ ఎఫ్ ఐ నాయకులు నందు, ఏ ఐ వై ఎఫ్ నాయకులు రాము,డి వై ఎఫ్ ఐ నాయకుడు ప్రశాంత్ ,గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ నాయకుడు భరత్ లు మాట్లాడుతూ డి ఈ ఓ,ఎం ఈ ఓ ల అనుమతులు లేకుండా విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఢిల్లీ ఇంటర్నేషనల్ స్కూల్ కి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. కలెక్టర్ తక్షణమే స్పందించి లంచగొండి డి ఈ ఓ ఎం ఈ ఓ లను తొలగించి ఈ అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే భౌతికంగా దాడులు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ ఏఐఎస్ ఎఫ్,నాయకులు ఈశ్వర్.మహేష్, శేఖర్ అంజి, జాకీర్ పాల్గొన్నారు.

## శ్రీనివాస్ భూపతి రెడ్డిలను పార్టీ నుండి సస్పెండ్ చెయ్యండి-బీసీ సంఘం డిమాండ్



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** భూత్పూర్ మండలం మదిగట్ల గ్రామానికి చెందిన వెంకటేష్ గౌడ్ పై దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ భూపతి రెడ్డిలను వెంటనే పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మరియు బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ జాక్ రాష్ట్ర కన్వీనర్ సారంగి లక్ష్మీకాంత్ , బీసీ కుల సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ కు శనివారం వినతిపత్రం ఇచ్చారు.మూడు రోజుల క్రితం భూత్పూర్ మండల కేంద్రంలో జరిగిన దాడిని ఖండిస్తూ సామాజిక న్యాయం పేరుతో ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ మరో సారి ఇటువంటి సంఘటనలు బీసీ లపై జిల్లాలో ఎక్కడ పునరావృతం కాకుండా చూడాలని, దాడి చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న,తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివన్న, బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ సాగర్, ఆరెకటిక సంఘం నాయకులు శ్రీనివాస్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గం కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ మండల కన్వీనర్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## తాండాల రోడ్డుకు మట్టి పనుల మరమ్మత్తులు



**మిడ్జిల్ సూర్య న్యూస్:** మండలంలోని పెద్ద గుండ్ల తండా గేటు నుండి ఎర్రగుంట తండా మీదుగా మర్ల బావి తండాకు వెళ్లే రహదారి గుంతల మయంగా ఉండడంతో తండావాసులు చాలా రోజులుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇది గమనించి ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాజు నాయక్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో రోడ్డుపై మట్టిని పోసి మరమ్మత్తులు చేపట్టారు. దీంతో ఎన్నో రోజులుగా గతుకుల రోడ్డుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తాండాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్ పాలకవర్గానికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీను నాయక్, వార్డు మెంబర్ రాజా శేఖర్, మాజీ వార్డు సభ్యుడు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ డిగ్రీ మహిళా కళాశాల ఆకస్మిక తనిఖీ జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర సింగ్

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** పట్టణంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా



డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వ కమీషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ జేడీ రాజేంద్ర సింగ్ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఎన్ సీసీ విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఢిల్లీ లో నిర్వహించే ఆర్డీ పరేడ్?లో పాల్గొనేలా లక్ష్యంగా పెట్టుకోవాలని, అలాగే సి సర్టిఫికెట్ సాధించే దిశగా కృషి చేయాలని విద్యార్థినీలకు ప్రోత్సాహం కల్పించారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి విద్యార్థుల విద్యా నైపుణ్యాలు, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలపై అనేక సూచనలు, సలహాలు అందించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే పై అధికారులకు తెలియజేయవచ్చని అధ్యాపక బృందానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మధుసూదన్ శర్మ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి జీవశాస్త్ర సెమినార్ విజయవంతం




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ మైక్రోబయాలజీ మరియు బయోటెక్నాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఒకరోజు జాతీయస్థాయి సెమినార్ అడ్వాన్సస్ ఇన్ లైఫ్ సైన్సెస్ ఫర్ డైవర్సిటీ అప్లికేషన్స్ అండ్ హ్యూమన్ వెల్ఫేర్ 2025 నిర్వహించారు.ఈ సెమినార్ కు తెలంగాణ ఉన్నత విద్యా మండలి హైదరాబాద్ ప్రయోజకత్వం వహించింది. ఈ కార్యక్రమం జీవశాస్త్రాల్లో తాజా పరిశోధనలు సాంకేతిక ఆవిష్కరణలు మానవ సంక్షేమానికి అవి చేసే సేవలపై విస్తృతంగా చర్చించడానికి వేదికగా నిలిచింది. దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుండి అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రారంభ సమావేశానికి తెలంగాణ హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పరిశోధనభివృద్ధి, అంతర శాఖా దృక్పథం, జీవశాస్త్రాల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. తెలంగాణ కమిషనరేట్ హైదరాబాద్ నుండి జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్ రాజేందర్ సింగ్ పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాలమూరు యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జి. భాగ్య నారాయణ, మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. భద్రయ్య హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ మరియు చైర్పర్సన్ ప్రొఫెసర్ కే పద్మావతి అధ్యక్షత వహించారు. సెమినార్ కన్వీనర్లు డాక్టర్ జి రాజేందర్ మరియు డాక్టర్ కే హరిప్రసాద్ అతిథులను స్వాగతించి కార్యక్రమాన్ని నిర్వహించారు. టెక్నికల్ సెషన్ లో పాలమూరు విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి ప్రోబయోటిక్స్ మెకానిజం ఆఫ్ యాక్షన్ హెల్త్ బెనిఫిట్స్ అండ్ అప్లికేషన్స్ ఇన్ ఫుడ్ ఇండస్ట్రీస్ అనే అంశంపై కీలక ఉపన్యాసం అందించారు. టెక్నికల్ సెషన్ - 2, సింగపూర్ కి చెందిన శాస్త్రవేత్త గాడి వినోద్ కుమార్ క్రానిక్ కిడ్నీ డిసీజ్ ఛాలెంజెస్ ఇన్నోవేషన్ అండ్ ది రోడ్ ఎహెడ్ అని అంశంపై ప్రసంగించారు. టెక్నికల్ సెషన్- 3 లో అమెరికా లూవిల్ కెంటకికి చెందిన డాక్టర్ రాజేంద్ర శేఖర్ వాల్మస్ ఫార్మాసిటికల్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్ డిస్కవరీ ఆఫ్ క్యాన్సర్ అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. ఈ జాతీయ సెమినార్ లో అదనంగా ఆఫ్లైన్ మౌఖిక ప్రదర్శనలు, ఆన్లైన్ మౌఖిక ప్రదర్శనలు, పోస్టర్ ప్రదర్శనలు కూడా విజయవంతంగా నిర్వహింపబడ్డాయి. బయోడైవర్సిటీ, బయోటెక్నాలజీ, నానో టెక్నాలజీ, ఔషధ రసాయన శాస్త్రం, పబ్లిక్ హెల్త్, పర్యావరణం వంటి అనేక అంశాలపై 90కి పైగా పరిశోధన పత్రాలు సమర్పించబడ్డాయి. ముగింపు సమావేశానికి తెలంగాణ హైయెర్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాక్షుడు ప్రొఫెసర్ ఎస్ కే మహమూద్ గారు ముఖ్య అతిథిగా పాలమూరు. విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. సెమినార్ నివేదికను డాక్టర్ కె హరిప్రసాద్ సమర్పించారు .అనంతరం పాల్గొన్న ప్రతినిధులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సెమినార్ ద్వారా జీవశాస్త్రాల రంగంలో అంతర శాఖ పరిశోధనలకు మరింత ఊతం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## భద్రత ప్రమాణాలను పాటించండి - సురక్షితంగా ఇంటికి చేరండి

**- ప్రజలకు అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్**



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ముందు రహదారిపై ప్రయాణించే వాహన చోదకులకు హెల్మెట్ ధరించడం ఆవశ్యకతః పై శనివారం రెవెన్యూ అధనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా రవాణా అధికారి రఘు లు అవగాహన కలిగించారు.హెల్మెట్ ధరించిన వారికి నోట్ బుక్,పెన్నులు అంద చేశారు. రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలు కాపాడుకోవచ్చని,అనేక మంది రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రాణాలు కోల్పోతున్నారని రెబెన్యూ అదనపు కలెక్టర్ వారికి అవగాహన కలిగించారు.

## ఎం ఈడి ఫలితాలు విడుదల

**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** శనివారం పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఎమ్ ఎడ్ 2, మరియు 4 వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి. ఎన్. శ్రీనివాస్ విడుదల చేశారు. ఎమ్ ఎడ్ 2 వ సెమిస్టర్ 83%, ఎమ్ ఎడ్ 4 వ సెమిస్టర్ 94% ఉత్తీర్ణులయ్యారని పరీక్షల నియంత్రణ అధికారి డా ప్రవీణ తెలిపారు.ఈ కార్యక్రమములో రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం పి రమేష్ బాబు ,పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ ,డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ డాక్టర్ ఎన్. చంద్ర కిరణ్ ,కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ కరుణాకర్ రెడ్డి, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి సురేష్ పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వంగూరు సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో ఇటీవల షార్ట్ సర్క్యూట్ కు గురై ఇల్లు దగ్ధం కావడంతో ఇంటి సామాగ్రి కాలిపోయి నష్టం వాటిల్లిన చిన్ననాటి మిత్రుడు 10వ తరగతి బ్యాచ్ కు చెందిన కీ.శే. బండపల్లి బాలస్వామి భార్య బండపల్లి అలివేలకు శనివారం చిన్ననాటి మిత్రులు సహృదయంతో కుటుంబ అవసరాలు పిల్లల చదువులకై 52 వేల ఐదు వందలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పురుగుల యాదయ్య మాజీ సర్పంచ్ గణేష్ రావు శివరాములు జి శ్రీనివాసులు చంద్రమౌళిగోవర్ధనగిరిమహమూద్ వజ్ర లింగం కోట లక్ష్మయ్య ఉమా రాణి అశోక్ రాధా శంకర్ ప్రసాద్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## పెద్దపల్లిలో కన్నుల పండుగబుగ్గ స్వామి కళ్యాణం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** కళ్యాణంమండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో శనివారం బుగ్గస్వామి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, దేవాలయ కమిటీ చైర్మన్ రాజయ్య, సర్పంచి బుగ్గ స్వామి, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ గడ్డ తండా గ్రామపంచాయతీని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం..
## గ్రామ సర్పంచ్ విస్లావత్ మాణికమ్మ



**కోయిలకొండ సూర్య న్యూస్:** కోయిలకొండ మండలం హనుమాన్ గడ్డ తండా గ్రామపంచాయతీని అభివృద్ధి చేయడమే నా ముందు నా లక్ష్యం అని గ్రామ సర్పంచ్ విస్లా వత్ మాణిక్యమ్మ తేల్చి చెప్పారు. శనివారం గ్రామపంచాయతీ నందు మొట్టమొదటిసారిగా గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు మాజీ ఎంపిటిసి మహేందర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడారు. నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఆశీస్సులతో గ్రామానికి అధిక నిధులు తెచ్చి గ్రామస్తులు అందరి సహకారంతో గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. పంచాయతీలో నీ ప్రజలంతా ఐక్యంగా ఉండి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు. గ్రామ సభలో పలువురి సూచనలను తీసుకున్నారు. గ్రామపంచాయతీలో నిర్వహించిన తొలి గ్రామ సభకు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజు నాయక్, అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీకి సంబంధించిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## షెడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన



**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులను తీర్చేదుగాను కొండ దిగువన రాజగోపురం ముందు రౌండ్ షెడ్, పాత ధర్మశాల కోనేరు దగ్గర భక్తులకు దాసంగాల షెడ్డు నిర్మించుటకు గాను మూడా నుంచి నిధులు మంజూరు కాగా శనివారం పంచాయతీరాజ్ డి. ఈ లక్ష్మణ్ గౌడ్, మాజీ దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి లు స్థల పరిశీలన చేశారు. త్వరలో షెడ్డు నిర్మాణాలు పూర్తిచేసి ప్రారంభం చేస్తామని మాజీ దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. వీరి వెంట పి .ఆర్ ఏ ఈ నవీన్, మాజీ పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, దేవస్థాన సిబ్బంది ఉన్నారు.

## మేయర్ సీటును బీజేపీ కైవసం చేసుకోవాలి-ఎంపీ డీకే అరుణ



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీ లోని నలంద ఆటో స్టాండ్ దగ్గర 46 వ డివిజన్ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బీజేపీ జెండా గద్దెను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ప్రారంభించారు. డీకే అరుణ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలందరి కలసి కట్టుగా పనిచేసి మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ సిట్ ను బిజెపి కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ పద్మజా రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,బిజెపి జిల్లా సీనియర్ నాయకులు మెట్టుకాడి శ్రీనివాసులు, కృష్ణవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఖాజీపూర్ కరుణాకర్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి, వినయ్ కుమార్, నరసింహ, కిష్టారెడ్డి,సంజీవ రెడ్డి, కమలగార్డెన్ రఘు, శ్యామ్, వీరన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలైవ్ అరైవ్ కార్యక్రమంపై అవగాహన - సీసీ కెమెరాల ప్రారంభం







**పాలమూరు సూర్య న్యూస్:** రోడ్డు ప్రమాదాలు నివారణ, భద్రతా చర్యలపై చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, ఎస్పీ.డీ. జానకి పాల్గొని అవగాహన కల్పించారు. శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని గడియారం చౌరస్తాలో ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణను మరింత పటిష్టం చేసే దిశగా మహబూబ్?నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (మూడా) చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ సహకారంతో ఏర్పాటుచేసిన 30 సీసీ కెమెరాలను వారు ప్రారంభించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,సీట్ బెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వంటి ప్రమాదకర అలవాట్లను మానుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చని, ప్రమాదంలో వ్యక్తి ప్రాణం పోతే, అతని కుటుంబం తో పాటు, ఎదుటివారి కుటుంబాలు కూడా వీధిన పడే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విలువైన ప్రాణాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ డిసిసి, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు సిరాజ్ కాద్రి, వినోద్ కుమార్,డిఎస్పీ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అత్తయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్, మోటార్ ట్రాన్స్?పోర్ట్ అధికారి రఘు కుమార్, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన సర్పంచ్, ఉపసర్పంచ్





**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** పీఎంశ్రీ శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలను శ్రీరంగాపూర్ సర్పంచ్ ముంత మద్దిలేటి, ఉప సర్పంచ్ ఖాజా సందర్శించడం జరిగింది. ఉపాధ్యాయులతో పాఠశాల అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మద్దిలేటి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పాఠశాలలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని సర్పంచ్ ముంత మద్దిలేటి అన్నారు. విద్యావ్యవస్థలో ప్రాథమిక పాఠశాలలు పట్టుగొమ్మలని, ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందితే భవిష్యత్తులో సమర్థవంతమైన మానవ వనరులుగా వృద్ధి చెందుతారని, తద్వారా దేశం అభివృద్ధి పథంలో పయనించడానికి అవకాశం ఉంటుందని, అందుకే ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల అభివృద్ధికి అన్ని రకాల సహాయం అందిస్తామని పేర్కొన్నారు. గ్రామ పరిపాలనలో విద్య, వైద్యానికి ప్రాముఖ్యత ఇస్తామని ఉప సర్పంచ్ ఖాజా పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించేలా ఉపాధ్యాయు చొరవ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెంపునకు ఉపాధ్యాయులతో కలిసి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు స్వశక్తితో ఎదిగేలా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం తొలిసారిగా పీఎంశ్రీ శ్రీరంగాపూర్ పాఠశాలను సందర్శించిన సర్పంచ్ ముంత మద్దిలేటిని, ఉప సర్పంచ్ ఖాజాని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఉపాధ్యాయులు వారిని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎంశ్రీ శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రాజు, ఉపాధ్యాయులు వసంతపురం రాజు, దామోదర్ బాబు, సమ్రీన్ బేగం, బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుకు తస్లీం బేగం, ఎస్సీ పాఠశాల ప్రధానోపాధ్యాయుకు చంద్రశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు - యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకోండి - జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** జడ్చర్ల మండలం లో ఆగ్రో రైతు సేవ కేంద్రం 2 లో జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ మండల వ్యవసాయ అధికారి శనివారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా రైతులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లాలో యూరియా విక్రయం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే జరుగుతున్నది. యూరియా కొనుగోలు చేయవలసిన రైతు గూగుల్ ప్లేస్టోర్ నుండి యూరియా బుకింగ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని మీ యొక్క మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యే , మీ యొక్క పాటాదారు పాసు పుస్తకం ఎంటర్ చేసి వచ్చిన ఓటీపీ ద్వారా ఈ సీజన్ లో రైతులు వేయబోయే పంట వివరాలను నమోదు చేస్తే సీజన్ కు సంబంధించిన యూరియా ఎలిజిబులిటీ రైతు కు చూపించడం జరుగుతుంది. తదనంతరం రైతు ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్షన్ ఎంటర్ చేసిన యెడల జిల్లాలో ఎక్కడ యూరియా అందుబాటులో ఉన్నది అనేది రైతు కు కనిపించడం జరుగుతుంది. రైతు తనకు అందుబాటులో ఉన్న మండలం మరియు డీలర్ ను ఎంచుకుని బుక్ చేసుకునే సదుపాయం కలదు. ప్రభుత్వం ఈ యాప్ అందుబాటులో కి తేవడం వలన ఎరువుల దుకాణం దగ్గర రైతులు బారులు తీరే పరిస్థితి కానీ, యూరియా దొరకక రైతులు వెనుదిరిగి పరిస్థితి కానీ అలాగే రైతులు యూరియా కోసం తమ సమయం వృధా కాకుండా ఇంటి వద్ద నుండే బుక్ చేసుకొని 24 గంటల వ్యవధిలో కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించింది. తదనంతరం జిల్లా వ్యవసాయ అధికారి గారు తెలియపరుస్తూ యాప్ మొదలు అయిన నాటి నుంచి నేటి వరకూ మహబూబ్నగర్ జిల్లాలో 49750 మంది రైతులు 168869 యూరియా బస్తాలను బుక్ చేసుకొని కొనుగోలు చేయడం జరిగింది. అలాగే నేడు అనగా తేదీ 24-01-2026, 13905 యూరియా బస్తాలు ఇంకను రైతులకు బుక్ చేసుకోవడానికి వీలుగా అందుబాటులో ఉన్నాయి అని తెలపడం జరిగింది.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఆర్‌వోలు, ఏఆర్‌వోలకు శిక్షణ

**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లాలో రిటర్నింగ్ అధికారులు (ఆర్‌వోలు), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్‌వోలు) కోసం శిక్షణ కార్యక్రమాన్ని శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పాల్గొని, ఎన్నికల నిర్వహణలో తమకు కేటాయించిన బాధ్యతలు, విధులు స్పష్టంగా అవగాహన చేసుకునేందుకు ఈ శిక్షణను పూర్తిగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, న్యాయంగా నిర్వహించడంలో ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆయన హితవు పలికారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, భూత్‌పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలకు చెందిన ఆర్‌వోలు, ఏఆర్‌వోలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ నుంచి ఫలితాల ప్రకటనా వరకు ప్రతి దశలో పాటించాల్సిన విధులు, బాధ్యతలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్లు నాగరాజ్, శ్రీకాంత్‌లు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, విధానాలు, ప్రాయోగిక అంశాలపై శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ల తో తో పాటు కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి సుధాకర్, ఎ ఎమ్ ఓ దుంకకుడు శ్రీనివాస్, తదితర అధికారులు పాల్గొన్నారు.

### వెబ్ ఆధారిత కౌన్సిలింగ్ నిర్వహించాలని టీజీ ఎస్పీడీసీఎల్ హెచ్ఆర్డికి వినతి



**పాలమూరు సూర్య న్యూస్:** వెబ్ ఆధారిత కౌన్సిలింగ్ లేదా ఫిజికల్ కౌన్సిలింగ్ బదిలీలలో అభ్యంతరాలను తొలగించి పారదర్శకంగా బదిలీలను చేపట్టాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ టీజీఎస్పీడీసీఎల్ అధ్యక్ష కార్యదర్శులు పి. ఆనంద్ బాబు, జి.బీచు పల్లి ఆధ్వర్యంలో టిజిఎస్‌పిడిసిఎల్ హెచ్ఆరర్ డైరెక్టర్ చక్రపానికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బదిలీలలో జరిగిన తప్పిదాల వల్ల సిహెచ్ ఆర్ డి డైరెక్టర్, హెచ్ఆర్డీలను మార్చారని గుర్తు చేశారు. గతంలో జరిగిన ఆటంకాలు, ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని వివరించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునారావృతం కాకుండా చూడాలని, ప్రస్తుత మార్గదర్శకాలు సవరించి, నిష్పక్షపాతంగా బదిలీలు జరపాలని విజ్ఞప్తి చేశారు. వెబ్ కౌన్సిలింగ్ సిస్టం లేదా నేరుగా ఫిజికల్ కౌన్సిలింగ్ పద్ధతిలో బదిలీలు చేపట్టడం వల్ల అందరికీ సమాన అవకాశం దొరుకుతుందని తెలిపారు. హెచ్ఆర్డిని కలిసి వినతి పత్రం ఇచ్చిన వారిలో వెంకట కృష్ణయ్య, మహేష్, రఘునాథ్,గంగాధర్, సుధాకర్, శ్రీనివాసులు, రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

## సూపర్వైజర్ దేవానందు తొలగింపు ఉపసంహరించుకోవాలి

**- ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సురేష్**



**పాలమూరు సూర్య న్యూస్:** జనరల్ ఆసుపత్రిలో సూపర్వైజర్ గా పనిచేస్తున్న దేవానంద్ ని విధుల నుండి అక్రమ తొలగింపు సర్క్యులర్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. దేవానందు తొలగింపు విషయంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర తీరు ఆక్షేపనియమని తెలిపారు. జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని, కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ యూనియన్ చేస్తున్న పోరాటాలలో చురుకుగా పాల్గొంటున్నారనే కక్షతోనే ఆస్పత్రి సూపర్వైజర్ దేవానంద్ ను అకారణంగా ఎలాంటి విచారణ జరపకుండా తొలగించడం సరికాదని, తక్షణమే విధుల్లోకి చేర్చుకోవాలని కోరుతూ రేపు ఎల్లుండి చేపట్టబోయే నిరవధిక సమ్మె నోటీసును శనివారం ఆస్పత్రి ఆర్ ఎం ఓ లకు అందజేశారు.తక్షణమే తొలగింపు సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆస్పత్రి బ్రాంచ్ నాయకులు కార్మికులు బి.చెన్నయ్య, అంజి, భీమయ్య, కృష్ణ, శ్రీను, యాదయ్య పాల్గొన్నారు.

### 33వ వార్డులో బీజేపీ టికెట్లకు పోటీపడుతున్న అభ్యర్థులతో వనపర్తి మున్సిపాలిటీ సన్నాహక సమావేశం



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్‌లో వనపర్తి మున్సిపాలిటీ 33వ వార్డులో పోటీ చేయనున్న బీజేపీ అభ్యర్థుల ఆశావాహులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా బీజేపీ అధ్యక్షులు డి. నారాయణ, వనపర్తి మున్సిపాలిటీ కన్వీనర్ మరియు మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ.. వనపర్తి మున్సిపాలిటీలో బీజేపీకి పెరుగుతున్న ప్రజాదరణను వివరించడంతో పాటు,మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు అభ్యర్థులు తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు అందించారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి, సంస్థాగత కార్యదర్శి కేతూరి బుడ్డన్నలు మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాల్సిన అవసరాన్ని వివరించారు.బూత్‌ల బలోపేతమే వార్డు గెలుపుకు పునాది అని పేర్కొన్నారు.ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, కల్పన, జిల్లా కోశాధికారి కుమారస్వామిఓ జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ఓ వనపర్తి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లే రోడ్డు భద్రతకు బ్రాండ్ అంబాసిడర్లు

**- 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





పాలమూరు సూర్య న్యూస్: వైద్యులే రోడ్డు భద్రతకు బ్రాండ్ అంబాసిడర్లని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ డి.జానకి ఆధ్వర్యంలో వివి కన్వెన్షన్ హాల్ నందు 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.డాక్టర్ వృత్తి దేవునితో సమానమని,ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితుల బాధను ప్రత్యక్షంగా చూసే డాక్టర్లు రోడ్డు భద్రతపై మాట్లాడితే ప్రజలు తప్పకుండా వింటారని తెలిపారు.చికిత్స కోసం వచ్చే రోగులకు, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే చిన్న చిన్న వైద్య సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్పీ డి జానకి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మోహన్ రావు, మాజీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శామ్యూల్, సీనియర్ డాక్టర్లు, ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ గోడ పత్రికను ఆవిష్కరణ



**పాలమూరు సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్, ఎస్సీ డెవలప్మెంట్ మహబూబ్?నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ దరఖాస్తుల ఆహ్వాన గోడపత్రికను మహబూబ్?నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శనివారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతకు నాణ్యమైన విద్య, పోటీ పరీక్షలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ లక్ష్యమన్నారు. ఉచిత శిక్షణ ద్వారా గ్రూప్స్–1, 2, 3, 4, ఆర్?ఆర్?బీ బ్యాంకింగ్, ఎస్?ఎస్?సీ వంటి ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా ఐదు నెలల పాటు రెసిడెన్షియల్ శిక్షణతో పాటు వసతి సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. అత్యున్నత అర్హతలు కలిగిన, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బృందం ద్వారా నిత్యం క్రమబద్ధమైన శిక్షణ అవకాశాన్ని జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, ఉపాధి రంగాల్లో ఎస్సీ యువత అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తోందని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తును మార్చే దిశగా దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జనరల్ స్థానాలలో బీసీలకు అవకాశం ఇవ్వండి.

**- బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్.**



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీలకు అవకాశం ఇవ్వండి అని బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్ అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించే క్రమంలో జరిగిన అన్యాయాన్ని అన్ని రాజకీయ పార్టీలు జనరల్ స్థానాలలో బీసీలకు సీట్లు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సబండవర్గాలు ప్రతి ఒక్క కుల సంఘం రోడ్డు పైకి వచ్చి ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణ, రాజకీయాలలో మాత్రం బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, అవసరంలేని సమయంలో ప్రతి రాజకీయ పార్టీ బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నాయని, అవసరమైన ఎన్నికలలో మాత్రం మొండి చేయి చూపిస్తున్నాయని ఆయన మండిపడ్డారు, కల్వకుర్తి, అమంగల్ మున్సిపాలిటీ రిజర్వేషన్ల లో బీసీ లకు తీవ్ర అన్యాయం జరిగిందని, జనరల్ స్థాలలో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలని బిసి సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో మేకల రాజేందర్ డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు కు చెందిన 20 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్, టీపిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్,కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి రత్నమాల రత్నమాల బృంగి ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో నాయకులు భూపతి రెడ్డి, హన్మ నాయక్, చిన్న, బాలు నాయక్, చిత్తరి శ్రీను, మక్ బుల్, తో పాటు బేడ బుడగ జంగం అధ్యక్షులు కొండపల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి చిత్తరి శివ రాములు, శ్రీనివాసులు, పెద్దయ్య, వెంకటయ్య, నిరంజన్, వెంకటయ్య, రవి, కృష్ణయ్య, సురేష్, కొండల్, కృష్ణయ్య, ఆంజనేయులు, శ్రీకాంత్, మురళి, వెంకటేష్, శ్రీనివాసులు, సంతోష్, శివ, ఆంజనేయులు, గణేష్ తదితరులు ఉన్నారు.

### చంద్ర బండ తండాలో సమస్యలను పరిష్కరిస్తున్న సర్పంచ్ కేలావత్ చిట్టి శంకర్ నాయక్

**- గ్రామ ప్రజలకు తమ సేవలు అందిస్తున్న డ్రైవర్?కు సన్మానం.**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని చంద్రబండ తండా గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ కేళావత్ చిట్టి శంకర్ నాయక్, ఉప సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్ల ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని స్థంభాలపై పెద్దవి, చిన్నవి అయిన ూజుణ వీధి లైట్ బల్బులను ఏర్పాటు చేసి వెలుగులు వెలిగేలా చర్యలు చేపట్టారు. వీధి లైట్ల ఏర్పాటుతో గ్రామంలో రాత్రి వేళల్లో భద్రత మరింత పెరుగుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కేతావత్ గెమ్యా నాయక్, కేతావత్ భాస్కర్ నాయక్, కేళావత్ లక్ష్మణ్ నాయక్, కోడావత్ రాంలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రబండ తండాలో కొల్లాపూర్, లింగాల మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సు డ్రైవర్ మల్లేష్ను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్?లతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రయాణికులు శాలువాలతో సన్మానించారు. ఈ మార్గంలో నిత్యం ప్రజలకు నిరంతర ప్రయాణ సేవలు అందిస్తున్నందుకు ఆయన సేవలను ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ నాయకులు బాలు నాయక్, సంతోష్ నాయక్, ప్రయాణికులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం..



**వెల్దండ, సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీ శివాలయం ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శనివారం. మండల పరిధిలోని బర్కత్ పల్లి గ్రామానికి చెందిన. రేపాని వెంకటరమణ. ఒక లక్ష. పదకొండువేల నుటపదహారు రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో. సర్పంచ్. శ్రీనివాసులు. ఉప సర్పంచ్. కొండలు. ప్రభాకర్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. డీలర్. మైసయ్య. మాజీ ఎంపీటీసీ సభ్యులు భీమయ్య గౌడ్. నాయకులు. నరసింహ. లాలయ్య. రమేష్. సందీప్. తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామానికి చెందిన, జంగయ్య, జంగమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల చాటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఇరు కుటుంబాల సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మూడు వేల రూపాయల చొప్పున ఆరువేల రూపాయలు నగదును శనివారం తన అనుచరుల ద్వారా అందజేశారు. నియోజవర్గంలోని పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా తనకు తోచిన అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ యాకాల భీమయ్య, ఉపసర్పంచ్ బలగం కేశవులు, కంఠం రవి, కృష్ణ, ఆంజనేయులు, బాలరెడ్డి, సత్యం, మల్లేష్, శాంతి రెడ్డి, చంద్రయ్య, చెన్నయ్య, లక్ష్మయ్య, వెంకటయ్య, రవి, తిరుపతి, రమేష్, శిశేంద్రి, రాములు,తదితరులు ఉన్నారు.

## ప్రతి గింజను మార్కెట్ యార్డులోనే విక్రయించాలి.
## మార్కెట్ సెక్రెటరీ శివరాజు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** రైతులు పండించిన ప్రతి గింజను మార్కెట్ యార్డులోనే విక్రయించాలని మార్కెట్ సెక్రటరీ శివరాజ్ తెలిపారు. శనివారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులోని వేరుశనగ గరిష్ట ధర 11029, మోడల్ ధర 11000, కనిష్ట ధర 8689 ధర పలికింది. 34 మంది రైతులు 306 క్వింటాల వేరుశనగను మార్కెట్ యార్డులో విక్రయించారు. ఈ సందర్భంగా మార్కెట్ సెక్రటరీ శివరాజ్ మాట్లాడుతూ దళారుల చేత రైతులు మోసపోవద్దని, మార్కెట్ యార్డులోనే మంచి ధర లభిస్తుందని తెలిపారు, రైతులు తమ పంటను నాణ్యతగా, ఆరబెట్టుకుని తేవాలని సూచించారు, నేడు రథసప్తమి సందర్భంగా మార్కెట్ యార్డుకు ఎలాంటి సెలవు లేదని యధావిధిగా మార్కెట్ నడుస్తుందని రైతుల తమ పంటను మార్కెట్ కు తేవాలని సూచించారు, మార్కెట్ యార్డులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు మార్కెట్ సెక్రటరీ శివరాజ్ పేర్కొన్నారు, రైతులకు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బిల్లులు చెల్లించాల అంటున్న కాంట్రాక్టర్ నిరసన.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచంపేట మండలం నడింపల్లి గ్రామం మాజీ ఆర్మీ కమాండర్ గారు అయిన యన్. శేఖర్ గత చాలా ఏండ్లు గా అచ్చంపేట మండలం లో చాలా గ్రామ పంచాయతీలలో చాలా రకాల గ్రామ పంచాయతీ భవనాలు స్కూల్ బిల్డింగ్ లు డంపింగ్ యార్డ్ లు వాటర్ ట్యాంక్ లు ఇంకా చాలా ప్రభుత్వనికి సంబంధించిన పనులను కాంట్రాక్ట్ పట్టుకొని సకలంలో పనులు పూర్తి చేసిన గత ప్రభుత్వం మరియు ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ కాంట్రాక్టర్ శేఖర్ కి బిల్లు లు సరిగ్గా లచ్చల రూపాయలు చెల్లించాలని అట్టి రుపాయలు చెల్లిచడం లేదు అని శుక్రవారం అచ్చంపేట పట్టణములోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేశసారు. కావున ఆయనకు సంబంధించి అన్ని బిల్లు లు విడుదల చేయాలి అని బీజేపీ పార్టీ నడింపల్లి గ్రామం తరుపున ఈ ప్రభుత్వన్ని కోరుతూ డిమాండ్ చేసారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన సింగ జోగి నడిపి జంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి బాధిత నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు, అనంతరం 8వేల రూపాయలు నగదులు కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు నేరటి చిన్న, చిత్తరి శ్రీను, ఈశ్వర్, కరణ్, జనార్దన్, చిరంజీవి, జహంగీర్ ,మందుల సంఘము నాయకులు, తదితరులు ఉన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లాలో మావోయిస్టుల అరెస్ట్

- ఐదుగురు అరెస్టు
- ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం
- జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్



**అచ్చంపేట సూర్య న్యూస్ :** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పరిధిలో మావోయిస్టు కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్న నిషేధిత సీపీఐ (మావోయిస్టు) కు చెందిన ఇద్దరు కీలక కేడర్లు సహా మొత్తం ఐదుగురిని పోలీసులు శనివారం అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రెస్ మీట్ లో తెలిపారు. శనివారం ఉదయం 11.30 గంటల సమయంలో మన్ననూర్ నుండి అచ్చంపేటకు వెళ్తున్న ఎర్టిగా కారు టీఎస్ 07 ఏఫ్ యూ 3992 ను తనిఖీ చేయగా, అందులో ప్రయాణిస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

**అందులో అరెస్టైనవారు :** మీసాల సొలమన్ /సంతోష్ /నాగరాజు(52) సీపీఐ (మావోయిస్టు) సీనియర్ కేడర్, దండకారణ్య ప్రత్యేక జోనల్ కమిటీ సభ్యుడు ఇతనిపై రూ.20 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు. సాన్ బట్టి (40) ప్లాటూన్ కమాండర్ స్థాయి కేడర్. ఇతనిపై రూ.8 లక్షల రివార్డు .ఎడ్ల అంబయ్య (46), ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ సహ-కన్వీనర్.జక్క బాలయ్య (60), సివిల్ లిబర్టీస్ కమిటీ సంయుక్త కార్యదర్శి. మంచెట్టి యాదయ్య (50) రైతు ని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు అరెస్టు చేసిన వారి నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు: ఎర్టిగా కారు, నగదు రూ.1,25,000/-, ఏకే -47 లైవ్ రౌండ్లు - 10, ఇన్సాస్ లైవ్ రౌండ్లు - 10, ఒక రేడియో, 5 జెలటిన్ స్టిక్స్ స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. గత కొంతకాలంగా తెలంగాణ, ఛత్తీస్?గఢ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కఠిన చర్యల నేపథ్యంలో మావోయిస్టులు చిన్న చిన్న గుంపులుగా విభజించి మళ్లీ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ క్రమంలోనే అచ్చంపేట, నల్లమల ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రయత్నం జరిగిందని నిషేధిత మావోయిస్టు సంస్థలకు లేదా వాటి అనుబంధ సంఘాలకు ఎలాంటి సహకారం అందించవద్దని సహకరిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. మావోయిస్టు కేడర్లు ప్రభుత్వ సరెండర్ పునరావాస విధానాన్ని వినియోగించుకుని సమాజంలో శాంతియుత జీవితం గడపాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లాలో ఈ వేసవి కాలం తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో తాగునీటి వేసవి ప్రణాళిక( స్పెషల్ డ్రైవ్ ) పై డి ఆర్ డి ఓ,డీపీవో, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు ఎంపీలు ఏఈలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మండలాలు, గ్రామాల వారిగా తాగునీటి సమస్య ను గుర్తించి, వెంటనే పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని దామరగిద్ద, మద్దూర్, కొత్తపల్లి, గుండుమల్, కోస్గి, నారాయణపేట, మక్తల్, ఊట్కూర్, నర్వ , మాగనూరు, కృష్ణ, మరికల్, ధన్వాడ మండలాలలోని గ్రామాలలో బల్క్ నీటి సరఫరా జరుగుతుందా లేదా ? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ గ్రామాలలో తాగునీటి సమస్య ఉందో గుర్తించి వీలైనంత తొందరగా ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు,మిషన్ భగీరథ ఏ ఈ లతో కమిటీ వేసి వచ్చే నెల 1 నుంచి 20 వరకు ఆయా మండలాల్లోని గ్రామాలలో తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా లేదా అని పరిశీలించాలన్నారు. ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే స్థానికంగా ఉన్న నీటి వనరుల ను వినియోగించుకుని నీటి సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. మద్దూరు, కొత్తపల్లి, గుండుమల్, కోస్గి మండలాల ఎంపీడీవో లు, ఏ ఈలు తాగునీటి సమస్య పరిష్కారానికి కడ నుంచి నిధులు తెచ్చుకోవాలని చెప్పారు. తాగునీటి పైప్ లైన్ ఉన్నా.. కనెక్షన్లు ఇవ్వని ఇళ్ళు ఎన్ని? కనెక్షన్ లు ఉన్నా తాగునీటి సరఫరా జరగని గ్రామాలు ఎన్ని ? పైప్ లైన్ మరమ్మతులు చేయాల్సిన గ్రామాలు, కొత్త పైప్ లైన్ వేయాల్సిన గ్రామాలను గుర్తించి వాటికి భగీరథ ఏఈలతో టెక్నికల్ ఎస్టిమేట్లు వేయించి, గ్రామపంచాయతీ నిధులు, లేదా జనరల్ ఫండ్, ఎస్ ఎఫ్ సి నిధుల ద్వారా ఆయా సమస్యలన్నింటిని పరిష్కరించాలని ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. ఫిబ్రవరి రెండో వారం లోపు సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించాలన్నారు. ఈ వేసవిలో జిల్లాలోని ఏ ఒక్క గ్రామ పంచాయతీలో తాగునీటి సమస్య ఉందనే ఫిర్యాదులు రావొద్దన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా జరగకపోతే రిజిస్టర్లో నమోదు చేసి జిల్లా పంచాయతీ అధికారికి సమాచారం ఇవ్వాలన్నారు. మిషన్ భగీరథ, ఎంపీడీవో, ఏఈలు, ఎంపీ ఓలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి ఈ వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన కోరారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన జల శక్తి అభియాన్ అమలు తీరు జిల్లాలో సంతృప్తిగా లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇతర జిల్లాలతో పోలిస్తే మన జిల్లా 31 వ చివరి స్థానంలో ఉందని, వచ్చే నెల వరకు జిల్లా ర్యాంకింగ్ పెంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఎస్ డీ ఎఫ్ పనులు, ఉపాధి హామీ పనులు, నర్సరీలు తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో మొగులప్ప, డిపిఓ సుధాకర్ రెడ్డి, మిషన్ భగీరథ ఎస్.ఈ. జగన్ మోహన్, ఈ ఈ లు రంగారావు, శ్రీనివాస్, మిషన్ భగీరథ డి ఈ, ఏఈలు, జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవానికి సాయుధ పోలీసు పరేడ్ రిహార్సల్స్



నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ : 26 జనవరి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో RI నరసింహ ఆధ్వర్యంలో సాయుధ పోలీసు సిబ్బందితో పరేడ్ రిహార్సల్స్ నిర్వహించడం జరిగింది. ఈ రిహార్సల్స్‌లో పరేడ్ క్రమశిక్షణ, సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పోలీసు శాఖ పటిష్టంగా చేపడుతోంది. ఈ కార్యక్రమంలో RSI లు కృష్ణ చైతన్య, శిరీష, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757